అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 322 | 01-01-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## జాత్యహంకారం సమాజానికి పట్టిన

# అంటువ్యాధి

### ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కెటిఆర్ ఆవేదన

:ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్యహంకారానికి పరాకాష్ట అని ఆయన సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు.



2 లో..



## యూరియా సరఫరాపై

# నిరంతర పర్యవేక్షణ

- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు
- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ

2 లో..

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు.



## కాశ్మీర్‌లో మంచు దుప్పటి

జమ్ముకశ్మీర్ లోని కశ్మీర్ లోయ లో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెదజల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి.

## నగరంలో


# తనిఖీలు

### డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న సిపి

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడిక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.



వార్త 2లో



## 2025 సంవత్సరానికి

# శుభం కార్డు

### లాభాల్లో ముగిసిన సూచీలు

## ఆస్తుల కోసమే కెసిఆర్

# కుటుంబంలో పంచాయితీ

### పదేండ్ల కాలంలో పనిచేయకుండా అప్పులు చేశారు
### ఎటిసి సెంటర్లకు మంత్రి వివేక్ శంకుస్థాపన

ఆస్తుల కోసమే బిఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో ఒక్క పైసా పని చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరులో నిర్మించతలపెట్టిన నూతన ఏటీసీకి ఆయన ఇవాళ శంకుస్థాపన చేశారు.



వార్త 2లో



## పుతిన్ నివాసంపై డ్రోన్ దాడి... వీడియో రిలీజ్ చేసిన రష్యా

రష్యా-ఉక్రెయిన్ మధ్య ఘర్షణలకు ముగింపు పలికేందుకు శాంతి చర్చలు జరుగుతున్న కీలక సమయంలో సంచలన పరిణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యక్తిగత నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడికి ప్రయత్నించిందని రష్యా తీవ్ర ఆరోపణలు చేసింది. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీని రష్యా రక్షణ శాఖ బుధవారం విడుదల చేసింది.రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నోవ్‌గొరాడ్ ప్రాంతంలోని పుతిన్ నివాసంపై డిసెంబర్ 28 రాత్రి నుంచి 29 సోమవారం తెల్లవారుజాము వరకు ఉక్రెయిన్ 91 దీర్ఘశ్రేణి డ్రోన్లతో దాడికి పాల్పడింది.

వార్త 2లో



## హిందూ జంటలు కనీసం ఇద్దరిని కనాలి

జనాభా పెరుగుదలకు యువత ఆలోచన చేయాలని అస్సాం ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత హిమాంత బిశ్వశర్మ సంతానం మరోసారి కామెంట్స్ చేశారు. అస్సాంలోని హిందూ జంటలు ఒక్క సంతానంతో ఆపవద్దని, కనీసం ఇద్దరినైనా కనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హిందువుల జననాల రేటు ఆందోళనకర రీతిలో తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీ డామినేట్ ఏరియాలతో పోల్చి చూస్తే ఇతర ప్రాంతాల్లో జననాల రేటు తక్కువగా ఉన్నదని అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు

# గుడ్ న్యూస్

### పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.



## సిందూర్‌తో దెబ్బతీసినా వెనక్కి తగ్గం: లష్కరే నేత

లాహోర్, అక్షరకలం ప్రతినిధి

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, పాక్ సైన్యంపై విరుచుకుపడింది. పీఓకే, పాకిస్తాన్‌లోని ఇతర భాగాల్లోని లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాద స్థావరాలు, వాటి ప్రధాన కార్యాలయాలపై వైమానిక దా డులు నిర్వహించింది. ఈ దాడుల్లో వందలాది మంది ఉగ్రవాదులు హతమ య్యారు. అయితే, భారత్ తమ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేసిం దని లష్కరేతోయిబా(ఎల్ఇటి) అంగీకరించాడు.

# 2025 సంవత్సరానికి శుభం కార్డు

## జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

### ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కెటిఆర్ ఆవేదన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

:ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్యహంకారానికి పరాకాష్ట అని ఆయన సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. త్రిపురకు చెందిన ఎంజెల్ చక్మ మరియు అతని సోదరుడు మైఖేల్ డెహ్రాడూన్‌లో ఉన్న సమయంలో, కొందరు దుండగులు వారి రూపంపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమానించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన ఆఖరి నిరసన. ఈ దాడి అనంతరం ఎంజెల్ తీవ్ర గాయాలతో దాదాపు 16 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆసుపత్రిలో కన్నుమూశాడు. అయితే ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వైవిధ్యంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఇలాంటి ఎంపిక చేసిన విద్వేషాలను భరించలేదని, ఇటువంటి విష సంస్కృతి దేశ మనుగడకే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాత్యహంకారం ఏ రూపంలో ఉన్నా దానిపై కఠిన విధానాలు పాటించాలని, బాధితుడికి న్యాయం జరగడం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, జాత్యహంకార వ్యాఖ్యలు మరియు హింసకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం స్పష్టమైన, కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇలాంటి ఘటనలు విడిగా జరిగేవి కావని, సమాజంలో ద్వేషం సాధారణీకరించబడుతుందనడానికి(ఔనీసపజ్గీ÷తిబ।) ఇది ఒక హెచ్చరిక అని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక బీఎస్ఎఫ్ జవాను కుమారుడైన ఎంజెల్ చక్మ ఇలా జాత్యహంకారానికి బలికావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌తో పాటు పలువురు జాతీయ నేతలు ఈ ఘటనను ఖండించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

## కాశ్మీర్‌లో మంచుదుప్పటి

శ్రీనగర్, అక్షరకలం ప్రతినిధి

జమ్ముకశ్మీర్ లోని కశ్మీర్ లోయ లో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెదజల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు దృశ్యాలను సోషల్ మీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.

## హిందూ జంటలు కనీసం ఇద్దరిని కనాలి

### అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ పిలుపు

గౌహతి, అక్షరకలం ప్రతినిధి

జనాభా పెరుగుదలకు యువత ఆలోచన చేయాలని అస్సాం ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత హిమాంత బిశ్వశర్మ సంతానం మరోసారి కామెంట్స్ చేశారు. అస్సాంలోని హిందూ జంటలు ఒక్క సంతానంతో ఆపవద్దని, కనీసం ఇద్దరినైనా కనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హిందువుల జననాల రేటు ఆందోళనకర రీతిలో తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీ డామినేట్ ఏరియాలతో పోల్చి చూస్తే ఇతర ప్రాంతాల్లో జననాల రేటు తక్కువగా ఉన్నదని అన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన.. మైనారిటీ డామినేటెడ్ ఏరియాల్లో జననాల నిష్పత్తి ఎక్కువగా ఉన్నదని అస్సాం సీఎం చెప్పారు. అదే సమయంలో హిందువుల్లో జననాల రేటు వేగంగా తగ్గిపోతోందని అన్నారు. అందుకే పిల్లలను కనడం ఒక్కరితో ఆపవద్దని హిందూ జంటలను కోరారు. కనీసం ఇద్దరినీ కనాలని, వీలైతే ముగ్గురిని కన్నా మంచిదేనని ఆయన వ్యాఖ్యానించారు. అదే సమయంలో మైనారిటీలు ఏడు, ఎనిమిది మంది పిల్లలను కనడం ఆపేయాలని సూచించారు.

## నగరంలో తనిఖీలు

### డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న సిపి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిది

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడిక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని, అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే ప్రక్రియను చేపడతామని హెచ్చరించారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది.



## లాభాల్లో ముగిసిన సూచీలు

ముంబై, అక్షరకలం ప్రతినిధి



shutterstock.com · 2085545107

గత నాలుగు సెషన్లుగా నష్టాలతోనే పయనం సాగించిన దేశీయ సూచీలు బుధవారం మాత్రం లాభాల జోరు అందుకుని 2025 సంవత్సరానికి శుభం పలికాయి. ముఖ్యంగా స్టీల్ స్టాక్స్ భారీ లాభాలను అందుకోవడం సూచీలకు కలిసొచ్చింది. అలాగే క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మార్కెట్లను ముందుకు నడిపాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో రోజును ముగించాయి గత సెషన్ ముగింపు (84, 675)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం 100 పాయిట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా అదే జోష్‌ను కొనసాగించింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా లాభపడి 85, 437 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 545 పాయింట్ల లాభంతో 85, 220 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 190 పాయింట్ల లాభంతో 26, 129 వద్ద స్థిరపడింది ÷న్సెక్స్‌లో హిందుస్థాన్ పెట్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, సెయిల్, బీపీసీఎల్, ఎల్ అండ్ టీ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. వోడాఫోన్ ఐడియా, హిందుస్థాన్ జింక్, పీబీ ఫిన్‌టెక్, టీసీఎస్, కెఫిన్ టెక్నాలజీస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 410 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 570 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

## ఆస్తుల కోసమే కెసిఆర్ కుటుంబంలో పంచాయితీ

### పదేండ్ల కాలంలో పనిచేయకుండా అప్పులు చేశారు

### ఎటిసి సెంటర్లకు మంత్రి వివేక్ శంకుస్థాపన

యాదాద్రి, అక్షరకలం ప్రతినిది

ఆస్తుల కోసమే బిఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో ఒక్క పైసా పని చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరులో నిర్మించతలపెట్టిన నూతన ఏటీసీకి ఆయన ఇవాళ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ సర్కార వ్యవస్థను నాశనం చేసిందని, ఇచ్చిన హామీలను కేసీఆర్ మర్చి పోయారని విమర్శించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్న మంత్రి యువతకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక నైపుణ్యం, శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.3,622 కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ఇందిరమ్మ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ఇప్పుడు మళ్లీ కొనసాగిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరి కీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.యంగ్ ఇండియా స్కూల్స్ పేదలకు వరంగా మారాయని, ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి గుర్తు చేశారు. రాసున్న రోజుల్లో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు. విడుదల అవుతాయని యువతకు భరోసా ఇచ్చారు. ఇకపోతే త్వరలో మరిన్నీ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లు ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరులో ఐటీఐకు మంత్రి వివేక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతంలో ఐటీఐ ఏర్పాటు కోసం భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీఐలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించడం కోసం ఏటీసీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు కట్టిస్తోందని.. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామెల్ రూ.3622 కోట్ల నిధులు తెచ్చి తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాడని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల కోసం ఒక్క పైసా కూడా ఖర్చుచేయకుండా వ్యవస్థని నాశనం చేశారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పదేళ్లు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అక్రమ ఆస్తుల కోసమే కేసీఆర్ కుటుంబ సభ్యులు కొట్లాడుకుంటున్నారని అన్నారు.

## యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

### రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు

### రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు

### రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా

### ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

### లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు

### యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు

### యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పుదోవ పట్టించే యత్నం

### యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిది

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ÷ాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

## పుతిన్ నివాసంపై డ్రోన్ దాడి... వీడియో రిలీజ్ చేసిన రష్యా

### పుతిన్ నివాసంపై డ్రోన్ల దాడి జరిగిందన్న రష్యా

### ఆధారాలంటూ వీడియోను విడుదల చేసిన రక్షణ శాఖ

### ఇదంతా పచ్చి అబద్ధమని కొట్టిపారేసిన జెలెన్‌స్కీ

### రష్యా ఆరోపణలపై ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని మోదీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిది

రష్యా–ఉక్రెయిన్ మధ్య ఘర్షణలకు ముగింపు పలికేందుకు శాంతి చర్చలు జరుగుతున్న కీలక సమయంలో సంచలన పరిణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యక్తిగత నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడికి ప్రయత్నించిందని రష్యా తీవ్ర ఆరోపణలు చేసింది. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీని రష్యా రక్షణ శాఖ బుధవారం విడుదల చేసింది.రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నోవ్‌గొరొడ్ ప్రాంతంలోని పుతిన్ నివాసంపై డిసెంబర్ 28 రాత్రి నుంచి 29 సోమవారం తెల్లవారుజాము వరకు ఉక్రెయిన్ 91 దీర్ఘశ్రేణి డ్రోన్లతో దాడికి పాల్పడింది. అయితే రష్యా రక్షణ వ్యవస్థలు వాటన్నింటినీ సమర్థవంతంగా తిప్పికొట్టాయని, నివాసానికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని ఆయన పేర్కొన్నారు. దీనిని ఉగ్రదాడి గా అభివర్ణించిన లావ్రోవ్.. సరైన సమయంలో ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. రష్యా విడుదల చేసిన వీడియోలో మంచుతో కప్పబడిన అటవీ ప్రాంతంలో కూలిన డ్రోన్ శకలాలు కనిపిస్తున్నాయి.మరోవైపు రష్యా ఆరోపణలను ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. శాంతి చర్చలను పక్కదారి పట్టించేందుకే రష్యా ఇలాంటి అబద్ధపు ప్రచారాలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఉక్రెయిన్ ప్రమేయంపై ఎలాంటి ఆధారాలు లేవని ఆ దేశ విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు కూడా రష్యా ఆరోపణలకు తగిన సాక్ష్యాలు లేవని విశ్లేషిస్తున్నాయి.ఈ పరిణామాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. అధ్యక్షుడి నివాసాన్ని లక్ష్యంగా చేసుకోవడం ఆందోళనకరమని, శాంతి స్థాపనకు దౌత్యమే సరైన మార్గమని ఆయన సూచించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడి ఈ ఘటనపై స్పందించారు. తాజా పరిణామాలు జరుగుతున్న శాంతి చర్చలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సజీవదహనం

### ఆరుగురు మహిళలకు జీవితఖైదు

జగిత్యాల,

ఓ సాఫ్ట్‌వేర్ సజీవదహనం కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆరుగురు మహిళలకు జీవిత ఖైదుతో పాటు పదివేల చొప్పున జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే...హైదరాబాద్‌లోని అల్వాల్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు రాచర్ల పవన్‌కుమార్(38) సజీవదహనం కేసులో జగిత్యాల జిల్లా న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. మృతుడి భార్యతో పాటు మరో ఐదుగురు మహిళలకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. జగిత్యాలకు చెందిన విజయ్.. కొండగట్టుకు దాదాపు 1.5 కిలోమీటర్ల దూరంలో మంజునాథ ఆలయాన్ని, దాని పక్కనే కుటీరాన్ని నిర్మించుకున్నారు. విజయ్ తమ్ముడు జగన్ అనారోగ్యంతో మృతి చెందారు. విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బావ పవన్‌కుమార్, భార్య కృష్ణవేణితో కలిసి 2020 అక్టోబరు 28న రాత్రి మంజునాథ ఆలయానికి చేరుకున్నారు. పవన్‌కుమార్ చేతబడి చేయించి తన భర్తను చంపించాడనే అనుమానంతో అక్కడే ఉన్న జగన్ భార్య సుమలత బంధువులతో కలిసి అతన్ని కుటీరంలోని ఓ గదిలో బంధించింది. అందరూ కలిసి.. పవన్ ఒంటిపై పెట్రోలు పోసి నిప్పంటించారు. పోలీసులు వచ్చి గది తాళం తీసే సరికే పవన్‌కుమార్ పూర్తిగా దహనమయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. పవన్ కుమార్ భార్య కృష్ణవేణితో పాటు మరో ఐదుగురి మహిళలను నిందితులుగా చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన జగిత్యాల మొదటి అదనపు న్యాయమూర్తి ఎస్.నారాయణ ఆరుగురు మహిళలకు జీవిత ఖైదు, రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు.

# అమరావతికి భూములిచ్చిన రైతుల్లో ఆందోళన

## కొత్త సంవత్సరంలో కేబినేట్ భేటీ

### జనవరి 8న మంత్రివర్గ సమావేశం

### కీలక అంశాలపై చర్చించే అవకాశం

**అమరావతి,**

కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం జనవరి 8న జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామ కాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## యూట్యూబర్ అన్వేష్‌పై పోలీస్ కేసు

### మైదరాబాద్ ,ఖమ్మంలో కేసులు నమోదు

**హైదరాబాద్,**

యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి,



ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్‌లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు. దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఖమ్మం అర్బన్ పోలీసులు వెల్లడించారు.

## ఆగని యూరియా కష్టాలు

### చల్లటి చలిలో క్యూలైన్లు

**వరంగల్,**

యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్



పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శించింది. యూరియా నిల్వలను బస్తాల లెక్కలో 47,68,000 బస్తాలు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అంటే అంతా కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అవుతుంది. ఈ లెక్కన రాష్ట్రంలో 12,700 గ్రామాలకు గానూ ఒక్కో గ్రామానికి అందుబాటులో ఉన్నది 376 యూరియా బస్తాలు మాత్రమే. ఇంతలా యూరియా కొరత ఉండటం కారణంగా రైతులు చలికి వణుకుతూ రైతు వేదికలు, సహకర సంఘాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చింది.

## కొత్తగా మళ్లీ ల్యాండ్ పూలింగ్‌కు రంగం సిద్ధం

**అమరావతి,**

అమరావతి రైతుల ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. త్రిసభ్య కమిటీ తరచూ సమావేశం అవుతున్నా వారి సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రైతులకు ఇవ్వాల్సిన ప్లాలట్లను, నష్టపరిహారం విషయంలో మాటలతో సరిపెడు తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పాత వ్యవహారాలనే పక్కన పెట్టి కొత్తగా మళ్లీ పూలింగ్ చేపట్టే పనిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలో రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక పక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో



సరిపోల్చడం వంటి పనులు నిర్వహించ నున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడి-లేమ్లలెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే ప్రభుత్వం చెప్పినట్లుగా క్షేత్రస్థాయిలో జరగడం లేదన్న ఆరోపణలను మంత్రి నారాయణ పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి పెమ్మసాని కూడా రైతుల ప్లాట్ల సమస్యలను పట్టించుకోవాలని కోరుతున్నారు.

## రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత బాబుదే: దేవినేని



**విజయవాడ,**

కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రం చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా ముందుకు సాగుతోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని.. సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం.. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులతో పాటూ రూ.1.35 లక్షల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటయయ్యాయని గుర్తుచేశారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. అలాగే విద్య వ్యవస్థలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని దేవినేని పేర్కొన్నారు.

## భార్యపై అనుమానంతో హత్య

**పల్నాడు**

భార్యా, భర్తల మధ్య అనుబంధం రోజు రోజుకు క్షీణించిపోతోంది. అనుమానం పెనుభూతంగా మారుతోంది. కట్టుకున్న భార్యను మోసం చేసి వివాహేతర సంబంధాలు పెట్టుకున్న భర్తలు ఉన్నట్లే, భర్తలను మోసం చేస్తున్న భార్యలు కూడా ఉన్నారు. చిన్న చిన్న కారణాలతో దంపతుల మధ్య గొడవలు తారాస్థాయికి చేరుతున్నాయి. ఇక అనుమానం ఉన్న భార్యా,భర్తల సంగతి చెప్పక్కర్లేదు. అనమానం అనే రోగంతో భార్యను భర్త అతి కిరాతకంగా హత్య చేసిన ఘటనలు ఇటీవల చాలానే చూశాం. ఇప్పుడు తాజాగా పల్నాడు జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. అనుమానానికి ఓ నిండు ప్రాణం బలైంది. పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట మండలం వేలూరులో భార్యను భర్త దారుణంగా హత్య చేశాడు. వేలూరులో సాల్మన్ రాజు, పుష్ప దంపతులు నివాసముంటున్నారు. అయితే పెళ్ళైనప్పటి నుంచి భర్తకు భార్యపై అనుమానం ఉండేది. దీని కారణంగా ప్రతీరోజు ఇరువురి మధ్య గొడవలు జరిగేవి. అలాగే గత రాత్రి కూడా ఇదే విషయంపై దంపతుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో కోపంతో ఊగిపోయిన భర్త సాల్మన్ రాజు భార్యపై అనుమానంతో పచ్చడి బండతో కొట్టాడు. తీవ్రంగా గాయపడిన పుష్ప అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ హత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అసలు దుర్యోధన, దుశ్శాన మమతాయే

### మండిపడ్డ బిజెపి నేత సంబిత్ పాత్ర

**కోల్‌కతా**

:కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. దేశ హోం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివర్ణించింది. ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రిని టీఎంసీ అధినేత్రి బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం మీ అదృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీరు బెదిరించినది అమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను తృణమూల్‌కు అప్పగించి ఓటమిపాలైనా ఈసారి మాత్రం బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హోం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని, ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు. బంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారంనాడు తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు. సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస, అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'బెంగాల్‌కు ఒక దుశ్శాసనుడు వచ్చారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ దుశ్శాసన, దుర్యోధనులు కనిపించడం మొదలవుతుంది. సమాచార సేకరణ కోసం దుశ్శాసనుడు వచ్చారు. పెన్సింగ్ కోసం మమతా బెనర్జీ భూములివ్వలేదని ఇవాళ వాళ్లు చెబుతున్నారు. నేను భూములు ఇవ్వకపోతే ఏమి జరిగి ఉండేది? పేట్రాపోల్‌లో భూములు ఇచ్చింది ఎవరు? ఆండాల్‌లో భూములు ఎవరిచ్చారు?' అని మమతాబెనర్జీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎస్‌ఐఆర్ పేరుతో ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారని బీజేపీని తప్పుపట్టారు.

## శివలింగం ధ్వంసం కేసులో పురోగతి

### నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**అమలాపురం,**

ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కపాలేశ్వర స్వామి శివలింగం ధ్వంసం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. 24 గంటల్లోనే కేసును చేధించి.. నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసుపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మీడియాతో మాట్లాడుతూ.. ఆలయ ఉద్యోగులతో వివాదాలే శివలింగం ధ్వంసానికి కారణమని తెలిపారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో శివలింగం ధ్వంసం కేసులో రామచంద్రపురం మండలం తోటపేటకు చెందిన శీలం శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశామన్నారు. ఇంటి వద్ద ఆలయ ఉద్యోగులతో పంట కాలువ స్థలం వివాదం నేపథ్యంలోనే ఈ సంఘటన జరిగిందని వెల్లడించారు. ఆలయ పూజారి శివలింగానికి పూజ చేయడం చూసి రాత్రి ఒంటిగంట సమయంలో శ్రీనివాస్ శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. కేసు పూజారి మీదకు వెళుతుందని పక్కా ప్రణాళికతో నిందితుడు శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. శ్రీనివాస్‌కు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేదని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసులకు ఎస్పీ రాహుల్ మీనా రివార్డులు అందజేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# రైతులకు కలిసి రాని కాలం

పంట పండించే రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. విత్తనాలు మొదలుకుని, యూరియా, ఇతర క్రిమి సంహారక మందులు ఇలా అనేక చోట్ల దగాపడుతూనే ఉన్నాడు. కాలం కలిసి వస్తే గిట్టుబాటు ధరల సమస్య. కాలం కసలి రాకపోతే పంటలు ఎండిపోవడంతో వచ్చే కష్టాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతల విషయంలో ఎందుకనో స్పష్టమైన విధానంలో ముందుకు రావడం లేదు. రైతుభరోసా పేరుతో బురిడీ కొట్టించడం తప్ప సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయడం లేదు. యూరియా కష్టాలు తీరడం లేదు. పంటలను సకాలంలో కొనడం లేదు. కొన్నా గిట్టుబాటు ధరలు చెట్టించడం లేదు. ఈ సమస్యలు ఎవరు అధికారంలోకి వచ్చినా తీరడం లేదు. 2025 సంవత్సరంలో రైతులకు పెద్దగా లాభం దక్కలేదు. కష్టపడ్డా గిట్టుబాటు ధరలు దక్కలేదు. అన్ని పంటలకు ఇదే సమస్య ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్యల కారరణంగా రైతులు ఏటా చిత్తవుతున్నారు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతులను, నిపుణులను కూర్చోబెట్టి చర్చించడం లేదు. ఈయేడు పత్తి, మిర్చి, వరి పంటలను అధిక వర్ర్షాలు దెబ్బతీసాయి. వచ్చిన పంటలను అమ్ముకుందామంటే గిట్టుబాటు ధరలు రావడం లేదు. రకరరకాల కారణాలతో గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు.

పత్తిరైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. అధిక వర్షాలతో పంట దిగుబడి తగ్గిందంటే ధరల్లో కోత విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదట్లో సీసీఐకి పత్తిని విక్రయించిన చాలామంది రైతులకు మద్దతు ధర లభించలేదు. తేమ పేరిట ధర తగ్గించడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. కొద్దిమంది నిల్వచేసుకుని ఇప్పుడు అమ్ముకుందామంటే సీసీఐ కోత విధించడంతో పాటు పత్తి బీబీ స్పెషల్ నుంచి మెక్‌మోడ్ కుమారిందని నెల వ్యవధిలో రూ.100కు పైగా కోత విధించారు. అయినా మద్దతు ధరకు రూ.100 నుంచి రూ.200 వరకు తగ్గించి కొనుగోళ్లు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వానలతో ఇబ్బందులు పడి పంటను సరైన ధర వచ్చే వరకు చూసి విక్రయిద్దామంటే ఇప్పుడు నాణ్యత పేరుతో కోతలు విధిస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట్టకుండా పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏటా పత్తి రైతుకు సీజన్ ఆరంభం నుంచి తిప్పలు తప్పడం లేదు. ప్రతికూల పరిస్థితుల్లో చేతికి వచ్చిన కొద్దిపాటి పత్తిని అమ్ముకునేందుకు కష్టాలు పడాల్సివస్తోంది. మొదట్లో తేమ పేరుతో మద్దతు ధర దక్కలేదు, ఇప్పుడేమో నాణ్యత లేదంటూ సీసీఐ ధరల్లో కోత విధించడంతో రైతులు నష్టపోతున్నారు. నెల రోజుల వ్యవధిలో రూ.100కు పైగా కోత పెట్టడంపై పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ రూ.8,010 మద్దతు ధర ఇస్తుండగా, గరిష్టంగా రూ.7,800 తో మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉభయ రాష్ట్రాల్లో వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేపట్టారు. జిల్లా కేంద్రంలో 1 చొప్పున కొనుగోలు కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేసింది. పత్తిలో తేమ సంగతి పక్కన పెడితే పత్తిలో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని తొలుత రూ.50 కోత పెట్టి రూ.8,060 ధరతో కొనుగోళ్లు చేపట్టారు. మళ్లీ మరోమారు రూ.50 కోతపెట్టింది. ప్రస్తుతం పత్తిలో 8 శాతం తేమ ఉంటే రూ.8,010 మద్దతు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నా, గరిష్టంగా రూ.7,800 ధర మాత్రమే పెడుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు. సీసీఐ నిబంధనలతో విసుగు చెందిన రైతులు నగదు ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు రూ.7 వేలకే విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు తక్కువ ధరలను చూపి పత్తి కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. సీసీఐ నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారడంతో దిక్కుతోచని స్థితుల్లో గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు కపాస్ యాప్‌లో బుక్ చేసుకుని రైతుల పేరిట భూమి కాగితాలు, ఆధార్ చూపించి లాభాలు పొందుతున్నారు. వ్యాపారులకు కొనుగోలు సెంటర్ల వద్ద కొంతమంది ఆఫీసర్లు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. సీసీఐ తీరుతో రైతులు నష్టపోతుండగా, రైతుల నుంచి కొనుగోలు చేసి వ్యాపారం చేసే దళారులు బాగుపడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రాలో 2025 సంవత్సరం మొత్తంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా రాలేదు. మిర్చి ధర సగానికి పడిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన వ్యత్యాస ధర పథకం ఏమైందో తెలియదు. పొగాకు లెటర్ ఇచ్చిన కంపెనీలు పొగాకు కొనకుండా ఎగనామం పెట్టారు. ప్రభుత్వం 6 వేలకు, 9 వేలకు కొనిపిస్తానని కేంద్రాలు తెరిచింది. ప్రభుత్వం ప్రకటించిన ధర 10 శాతం మందికి కూడా రాలేదు. అత్యధిక భాగం 3 వేలకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఇంకా రైతుల దగ్గర పొగాకు ఉండిపోయింది. ఉల్లి రైతుకు కిలోకు రూపాయి కూడా రాని సందర్భాలు ఉన్నాయి, పారబోసిన సందర్భాలు ఉన్నాయి, పశువులను మేపిన సందర్భాలు ఉన్నాయి. హెక్టారుకు 50 వేలు ఎవరికి ఇచ్చారో, ఎందరికి ఇచ్చారో తెలియదు. మామిడి రైతులకు కిలో 12 రూపాయలకు కొనాలని, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ముదరా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముదరా 190 కోట్లు



తీసుకున్న ఫ్యాక్టరీలు కుమ్మక్కై కిలో రూ.3 నుండి రూ.6 మధ్యనే కోనుగోలు చేశాయి. రైతులు రోడ్లపై పారబోయడం, చెట్లను నరికి వేయడం చూశాం. కోకో రైతులకు 11.84 కోట్ల రూపాయలు ఇచ్చారు. సగం మంది రైతులకే అందాయి. ముందుగా అమ్ముకున్న రైతులు ఉసూరుమన్నారు. పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెట్టినా ప్రైవేట్ వ్యాపారుల పెత్తనమే సాగింది. క్వింటాలు రూ.7710 మద్దతు ధర కాగా, రైతులు రూ.5000 నుండి రూ.6000 మధ్యనే అమ్ముకుంటున్నారు. టమోటా రైతులు పశువులు మేపుకున్న పరిస్థితి చూశాం. పప్పుసెనగ, మొక్కజొన్న అయినకాడికి అమ్ముకోవడం తప్ప ప్రభుత్వం ఆదుకున్నది లేదు. అరటికాయలు మార్కెట్‌కు తెచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని తోటలలో వదిలివేయడం, పశువులను మేపడం చూశాం. రైతులు కోల్పోయింది వేల కోట్లు, ప్రభుత్వం చెల్లించింది 201 కోట్లుగా తేలింది. మొత్తంగా పంట ఏదైనా కష్టం తప్పడం లేదు..నష్టం తప్పడం లేదు. పాలకులు మాత్రం మాటలతో సరిపెడుతున్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా మండల ప్రజలకు, గ్రామస్తులకు రాయిపల్లి (డి) గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు నింపాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

## మాజీ సర్పంచ్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



అక్షరకలం, చండూరు

నల్లగొండ జిల్లా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో నల్లగొండ బిగ్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ బోయపల్లి రమేష్ గౌడ్ తండ్రి, గ్రామ మాజీ సర్పంచ్ బోయపల్లి సురేందర్ గౌడ్ దశదిన కార్యక్రమంలో రాస్తా రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

విద్యుత్ అధికారులు మధుసూదన్, రాజు చౌహాన్.

అక్షర కలం / ఇల్లెందు.



కొమరారం లో విద్యుత్ శాఖ పల్లె బాట కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ అధికారులు డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్,సి ఈ ఆపరేషన్ రాజు చౌహాన్ లు 132/33 కే. వి ఇల్లందు ఉపకేంద్రం పనితీరును పరిశీలించారు.ఇల్లందు మండలం యొక్క వోల్టేజ్ మాక్సిమం, మినిమం లోడ్ వివరాలు తెలుసుకొని వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించుటకు ట్రాన్స్కో సీ ఇ. రాంకుమార్, ట్రాన్స్కో డి ఇ స్వామి తో చర్చించి పలు సూచనలు చేసారు.వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించటమే లక్ష్యం గా పని చేస్తున్నామని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ తెలియచేసారు. కొమరారం గ్రామం లో పల్లె బాట నిర్వహించి న సందర్భంగా ఆయన రైతులతో ముఖాముఖీ మాట్లాడారు. రైతులు బోర్ మోటార్ ల దగ్గర తప్పనిసరిగా కెపాసిటర్ లు అమర్చుకోవాలని, రైతులు తమంతటా తాము ఎటువంటి రిపేర్ లు చేయరాదని, ఎటువంటి సమస్య ఉన్న 1912 కు పిర్యాదు ఇవ్వాలని కోరారు. అనంతరం రైతులకు విద్యుత్ భద్రత గురించి అవగాహన కల్పించారు. కొమరారం 33/11 కే.వి ఉపకేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ ఆపరేషన్ మహేందర్ డి. ఇ ఆపరేషన్ రంగస్వామి, డి ఈ ఎంఆర్ ఆర్టీ వెంకటేశ్వర్లు , ఏ డి ఈ ఆపరేషన్ ఇల్లందు రామారావు , ఏఇ ఆపరేషన్ ఇల్లందు రూరల్ హనీషా, లైన్మెన్ చలమయ్య, ఫోర్ మెన్ ప్రసాద్ రావు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివాని శ్రీరామ్ పాఠశాలపై చర్యలు తీసుకోండి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31:

జిల్లాలోని మందమర్రి పట్టణంలో శివాని పాఠశాల పేరుతో ఉన్న సంస్థ సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా శివాని శ్రీరామ్ పాఠశాల పేరుతో అక్రమంగా పాఠశాల, కళాశాల నిర్వహణ కు సిద్ధమవుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా టీచర్ల నియామకాలు చేపడుతున్నందున్న, పాఠశాలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, టీవీయువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, బీసీయువి రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మందమర్రి పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో మండల ఎంఈఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ, పట్టణంలో శివాని పాఠశాల పేరుతో నడుస్తున్న విద్యా సంస్థ, ప్రస్తుతం విద్యా శాఖ నుండి ఎలాంటి షిఫ్టింగ్ అనుమతులు లేకుండానే బిల్డింగ్ నిర్మాణం సైతం పూర్తిగా పూర్తి కాకముందే, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శివాని శ్రీరామ్ స్కూల్ పేరుతో కొత్తగా పాఠశాల, కళాశాల నిర్వహణకు సిద్ధమవుతుందని ఆరోపించారు. జీవో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం పాఠశాలలో తప్పనిసరిగా ఉండవలసిన కనీస మౌలిక వసతులు లేకుండానే, విద్యశాఖ, స్థానిక సంస్థలు, ఫైర్, మున్సిపల్, ఇతర సంబంధిత అధికారుల అనుమతులు పొందకుండానే, ఒకే క్యాంపస్ లో పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలలను కలిపి నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రకటనలు, ఫ్లెక్సీలతో ప్రచారం నిర్వహిస్తూ, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ నియామకాలు చేపడుతున్నారన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు, విద్యార్థులకు భద్రతకు, విద్యా వ్యవస్థకు విరుద్ధమైన చర్య అని తెలిపారు. అనుమతులు లేకుండా ఇటువంటి విద్యా సంస్థలు నిర్వహించడం వలన విద్యార్థుల భద్రతకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుందని తెలిపారు. వెంటనే సంబంధిత విద్యా సంస్థపై తక్షణమే విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా జరుగుతున్న టీచర్ల నియామకాలు నిలిపివేయాలని, అదేవిధంగా అన్ని ప్రభుత్వ నిబంధనలు జీవో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం అనుమతులు పొందే వరకు ఏ విధమైన కార్యకలాపాలకు అనుమతులు ఇవ్వకుండా ఆదేశాలు జారీ చేయాలన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులకు తీవ్ర నష్టం

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31:

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సకాలంలో పనులు పూర్తి అవ్వక గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. యాసంగి సీజన్ ప్రారంభం అయ్యి రైతులు నార్లు వేసుకున్న ఇప్పటికీ గూడెం ఎత్తిపోతల నుండి మంచిర్యాల నియోజకవర్గ రైతులకు సాగు నీరు విడుదల చేయకపోవడంతో బుధవారం దండేపల్లి మండలం గూడెం లిఫ్ట్ ను బీజేపీ నాయకులతో కలిసి ఆయన సందర్శించి, సంబంధిత అధికారులతో నీటి విడుదల జాప్యం పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మోటార్ల ప్యానెల్ పనులు పూర్తి కాకపోవడంతో రైతులకు సాగు నీరు విడుదల చేయాలేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఎలక్ట్రిక్ ప్యానల్ పనులు ప్రారంభం అయ్యి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ పనులు పూర్తి కాకపోవడంతో రైతులకు సాగు నీరు అందించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో రైతులకు సాగు నీరు అందించక మోసం చేస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గత రెండు సంవత్సరాలుగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి, జనవరి 5,2026 లోగా పనులు పూర్తి చేసి దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. సరైన సమయంలో సాగు నీరు విడుదల చేయని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాధవరపు వెంకటరమణ రావు, బందేల రవి గౌడ్, గడ్డం స్వామి రెడ్డి, గోపతి రాజయ్య, వీరమల్లు హరి గోపాల్, ఎనగందుల కృష్ణ మూర్తి, బియ్యాల సతీష్ రావు, రమేష్ జైన్, బేతు రవి, మొరుపుటాల తులసి, పత్తిపాక సంతోష్, బత్తుల శేఖర్, గడికొప్పుల సురేందర్, పయ్యావుల నాగేందర్, చుంచు గిరిధర్, దుమ్మని సత్తయ్య, కరుకూరి మధుకర్, కాంద్రపు వంశీ, కిరణ్, ధార శేఖర్, వనపర్తి రాకేష్, బొలిశెట్టి అశ్విన్, అజ్మీరా ఈశ్వర్ నాయక్, పెట్టం శ్రీరామ్, మడిపెల్లి సత్యం, కొట్టే ప్రశాంత్, ముత్తె వెంకటేష్, హనుమాండ్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.





## ఘనంగా టీపీసీసీ సభ్యుడు నూకల రమేష్ జన్మదిన వేడుకలు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31:



జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన టిపిసిసి సభ్యుడు నూకల రమేష్ జన్మదిన వేడుకలు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూకల రమేష్ అభిమానులు ముందుగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండి ముజాహిద్ మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలో నాయకత్వం కొరత ఉన్న సమయంలో పార్టీని పటిష్ట పరచడానికి నూకల రమేష్ ఎనలేని కృషి చేశారని, నియోజకవర్గంలో ప్రతి గల్లీకి తిరుగుతూ, ప్రతీ ఇంటి గడప తట్టి, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారని గుర్తు చేశారు. చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడానికి పునాది వేశారని తెలిపారు. కాంగ్రెస్ పెద్దలు, అధిష్టానం ఇచ్చిన హామీ ప్రకారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లు నూకల రమేష్ కి రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ పదవి రావడానికి కృషి చేయాలని, వారు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, అతని కష్టానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కొప్పర్తి నవీన్, నడిగోట నరేందర్, రంజిత్, సల్లూరి సుధాకర్, కామెర సతీష్, అనిరుద్, వెంకటేష్, రామస్వామి, బైర్నేని రాజేష్, గుంటి మహేష్ సంతోష్, తూటి సతీష్ లు పాల్గొన్నారు.

## మంచిర్యాల కార్పొరేషన్ లో ఎగరేది కాషాయ జెండానే

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31:


రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్ లో ఎగిరేది కాషాయం జెండానే అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. త్వరలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నాయకుల, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథ్



వెరబెల్లి మాట్లాడుతూ, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా గెలిచేది బీజేపీ పార్టీ మాత్రమే అని తెలిపారు. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఆరోపించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడినప్పటికీ శాశ్వత డంపింగ్ యార్డ్ లేక వార్డుల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుందని, వరద ముంపు ప్రాంతాల్లో ఇప్పటికీ శాశ్వత పరిష్కారం చూపలేదని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ ను బీజేపీ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, మోటపలుకుల తిరుపతి, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, పబ్బతినేని కమలాకర్ రావు, ఆకుల అశోక్ వర్ధన్, బొడ్డు రఘునందన్, వైద్య శ్రీధర్ లు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# కాల గమనంలో మరో "సంవత్సరం కరిగిపోయింది"

## 6 కిలోల బరువు తగ్గిన శ్రేయాస్ అయ్యర్.. కివీస్‌తో వన్డేలకు డౌటే



**ముంబై:**

స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ ) గ్రౌండ్‌లో అడుగుపెట్టడం మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో అతను గాయపడ్డ విషయం తెలిసిందే. క్యాచ్ అందుకోబోయి కింద పడ్డ అయ్యర్‌కు .. కడుపులో మోచేయి వత్తేసింది. దీంతో అతని ప్లీహం(స్ప్లీన్) దెబ్బతిన్నది. దాని నుంచి రక్తస్రావం జరిగింది. అయితే ప్రమాదం నుంచి ఇంకా కోలుకుంటున్న శ్రేయాస్ అయ్యర్.. న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ ఓ నివేదిక ప్రకారం మాత్రం ప్రమాదం తర్వాత అయ్యర్ సుమారు ఆరు కిలోల బరువు తగ్గినట్లు తెలుస్తోంది. అతని మాంస కణజాలం తగ్గడం వల్ల బరువు చాలా వేగంగా కోల్పోయినట్లు డాక్టర్లు చెబుతున్నారు.విజయ్ హజారే ట్రోఫీలో శ్రేయాస్ అయ్యర్ ఆడే అవకాశాలు ఉన్నట్లు ఓ మీడియా కథనాన్ని రాసింది. జనవరి 3, 6వ తేదీల్లో జరిగే మ్యాచుల్లో అతను ఆడుతాడని డౌట్ వ్యక్తం చేసింది. దీంతో కివీస్‌తో జరిగే వన్డే సిరీస్‌కు అయ్యర్ అందుబాటులో ఉంటాడని కూడా ఊహాగానాలు వినిపించాయి. అయితే శ్రేయార్ అయ్యర్ 50 ఓవర్ల మ్యాచ్ ఆడగలడా లేదా అన్నది సందేహంగా ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. కడుపు సర్జరీ కావడం వల్ల అతను ఫిజికల్‌గా గ్రౌండ్‌లో గడపడం ఎంత వరకు వీలు అవుతుందో తెలియదన్నారు. కానీ శ్రేయాస్ మాత్రం స్కిల్ ట్రైనింగ్ ప్రారంభించాడు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగానే ఉన్నది. 50 ఓవర్లకు తగినట్లు అతను ఫీల్డింగ్ చేయగలిగితే అప్పుడు విజయ్ హజారేలో ఆడే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

### నవ్వుతూ .. నవశకానికి నాంది పలుకుదాం

### దురలవాట్లకు గుడ్ బై చెబుదాం..

### నిరంతర విద్యార్థిగా మారుదాం

### సెల్ వినియోగానికి కొంత సెలవు ఇద్దాం..

### సైకిల్ పై సవారీ చేద్దాం

### గుడ్ బై 2025...

### వెల్కకం 2026

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

కాలగమనంలో మరో సంవత్సరం కరిగి పోయింది. ఉరకలెత్తించే 2026 వచ్చేసింది. గడిచిన సంవత్సరంలో ఏం చేశాము. కొత్త సంవత్సరంలో ఒత్తిడి లేని జీవన విధానాన్ని ఎలా కైవసం చేసుకుందాం అనే ఆలోచనకు రావలసిన అవసరం ఉంది.. కాలం మారింది. మనమూ మారాల్సిన అవసరం ఉంది.. కాలంతో పోటీ పడి పరుగులు తీసే కంప్యూటర్ యుగం... వేళాపాల లేని ఆహారపు అలవాట్లతో గతంలో కన్నా శరీర బరువు పెరిగింది. ఎప్పటి నుంచో యోగా క్లాసులు, వాకింగ్, జిమ్ కు వెళ్లాలనే ఆలోచన, నూతన సంవత్సరం వచ్చిన ప్రతీ సారి.. ఇక నుంచి క్రమం తప్పకుండా వెళ్లాలని నిర్ణయించుకోవడం. తర్వాత ఏవో కారణాలతో వాయిదా పడడం పరిపాటే.ఈ కొత్త సంవత్సరంలో అలా జరుగకుండా కొత్తగా ఆలోచిద్దాం. బీ పాజిటివ్.. థింక్ పాజిటివ్ పాలసీతో విజయాలు సాధించేందుకు నడుం బిగిద్దాం. విషయాన్ని గుర్తెరిగి మెదలితే మనకిక 2026 లో అన్నీ విజయాలే..

**దురలవాట్లు మానేందుకు వేదిక...**

గత సంవత్సరంలో అలవాట్లుగా మారి జీవితాన్ని శాశించే దిశకు తెచ్చిన చెడు అలవాట్లకు గుడ్ బై చెప్పేందుకు జనవరి ఫస్ట్ ను వేదికగా ఉపయోగించుకోవాలి. మనస్సుకు శరీరానికి హాని కలిగించే మద్యం, మత్తు పానియాలు, సిగరేట్, గుట్కా తదితర ప్రాణాంతక దురలవాట్ల నుంచి దూరంగా ఉండేందుకు నేటి ఉదయం నుండే వాటికి దూరంగా ఉందాం. అవి ముట్టబోమని ప్రతినపూనుదాం.

**వేకువజామున లేద్దాం...**

మత్తు వదలరా.. నిద్దుర మత్తు వదలరా.. అనే గీతాన్ని గుర్తుకు తెచ్చుకుని వేకువజామునే నిద్ర లేచే కొత్త అలవాటును చేసుకుంటే ఆరోగ్యానికి, మానసిక వ్యాకులతను దూరం చేసుకోవచ్చు. మొదట్లో లేవడం కొంత ఇబ్బందిగా ఉన్న ఆలవాటయ్యాక అది మనకెంతో మేలు చేస్తుందో తెలుస్తుంది. లేచి అరగంట వాకింగ్ చేశాకా ఆ రోజంతా ఉత్సాహంతో ఉంటాం..

**సమయపాలన...**

.మనలో బోలేడంతా నైపుణ్యం ఉండొచ్చు. వ్యాపారంలో చేయి తిరిగి ఉండొచ్చు. అయితే సమయ పాలన లేకుంటే ఆయా రంగాల్లో రాణించడం కష్టం. పనుల వాయిదా విధానానికి స్వస్తి పలికి ఏరోజు పని ఆరోజే చేసుకోవాలి. సమయాన్ని ఎంత బాగా ఉపయోగించుకుంటే అంత విజయం మన సొంతం.

**ప్రశాంతతకు ధ్యానం.. ఆరోగ్యానికి యోగా..**

.కాలంతో పోటీపడే ప్రస్తుత పరిస్థితుల్లో మానసిక ప్రశాంతత కరువై చాలా మంది మానసిక ఆందోళనలు, అనవసర భయాలతో మానసిక వైద్యులను ఆశ్రయిస్తున్నారు. ఈ గండం నుంచి గట్టెక్కేందుకు రోజు గంట సేపు ధ్యానం చేస్తే మనస్సుకు




ప్రశాంతత చేకూరుతుంది. తొలి రోజుల్లో మెదడులో అనేక ఆలోచనలు వచ్చినా ధ్యానం అలవాటుగా చేస్తూ పోతుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఆలాగే యోగా నేర్చుకుని నిత్యం చేస్తే ఆరోగ్యం మన చెంతనే ఉంటుంది. అలాగే ప్రతీ చిన్న పనికి ద్విచక్ర వాహనం వాడడం సరికాదు. వీలైనంత వరకు కాలినడకన పనులు చేసుకోవాలి. మార్కెట్ లో కూరగాయలు తేవడం సైకిల్ పైనే వెల్లడం అలవాటు చేసుకోవాలి.

**పెరటి తోటలు పెంచుదాం..**

.ఇంట్లో ఉన్న చిన్నపాటి ఖాళీ స్థలం సైతం పెరటి తోటల పెంపకానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఇంట్లోకి నిత్యం కూరగాయలు అవసరం తప్పనిసరి. అలాంటప్పుడు ఇంట్లోని పెరట్లో బీర, సోర, టమాట తదితర కూరగాయలు, పెంచితే భోజనంలోకి ఎరువులు లేని కూరగాయలు దొరకడంతో పాటు శరిరానికి వ్యాయామం అవుతుంది.

**నేర్చుకునేందుకు సిద్ధంగా ఉండాలి..**

.వేగంతో వెళ్తున్న ప్రపంచాన్ని జ్ఞానం తో అందుకునే ప్రయత్నం చేయాలి. కంప్యూటర్ తో పోటీ పడాలి. సమయం దొరికినపుడు ఓ కొత్త పుకాన్ని చదివి కొత్త విషయాలు నేరుకోవాలి. కొత్త అలవాట్లు నేర్చుకునేదుకు 2026 సంవత్సరాన్ని వేదికగా చేసుకుని జీవితంలో కొత్తదనం తెచ్చేందుకు ప్రయత్నిద్దాం.

**అలవాటు కావాలి పొదుపు....**

పొదుపును జీవితంలో భాగం చేసుకోవాలి. అనుకోకుండా జబ్బు పడ్డా, ఇతరత్రా అవసరాలతో డబ్బు అవసరం పడ్డప్పుడు అప్పు చేసే పరిస్థితి రానివ్వద్దు. వచ్చిన జీతంలో ఇంటి ఖర్చులు పోనూ కొంత పొదుపు చేస్తే జీవితం బంగారుమయం అవుతుంది.

ఒత్తిడికి తలొగ్గకు...బిజీ లైఫ్ లో ఒత్తిడి ఒక భాగమైపోయింది. దీనికి తలొగ్గితే అన్నీ నెగెటివ్ అలచనలే. ఒత్తిడిని ఎదుర్కొనే ఆలోచనలు రూపొందించుకోవాలి. చెప్పినంత సులభం కాక పోయినా ప్రయత్నిస్తే కానిదంటూ ఉండదు. మంచి మాటలు వినడం మంచి స్నేహాలు, మంచి పుస్తకాలు చదవడం రోటీన్ కు భిన్నంగా చేయడంతో ఒత్తిడికి దూరంగా ఉండొచ్చు.

**సానుకూల దృక్పథం...**

.చిన్న పాటి సమస్యలకే కుంగిపోవడం మంచి లక్షణం కాదు. సమస్య వచ్చినప్పుడు పాజిటివ్ దృక్పథంతో ఆలోచించాలి. ప్రతీ సమస్యకు పరిష్కారం తప్పనిసరి అన్న సంగతి మరచి పోకూడదు. కష్టాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా విజయం కోసం అన్వేషించాలి.

**కుటుంబంతోనే సరదాగా...**

వ్యక్తి జీవితంలో కుటుంబ సభ్యుల పాత్ర ఎంతో ముఖ్యం. కుటుంబంతో కలిసి విహారయాత్రలు, సినిమాలకు వెళ్లాలి. సమయం దొరికితే కుటుంబంతో గడిపిందెంకు ప్రయత్నించాలి. దీంతో అనుబంధాలు పెరుగుతాయి.

**సెల్ ను అదుపులో ఉంచాలి...**

ఉదయం నిదుర లేచిన నుంచి మనతో ఉండే నేస్తం ఈ రోజుల్లో సెల్ ఫోన్. రోజూ గంటలపాటు మాట్లాడడం, చాటింగ్ చేయడం... అనవసరమైన కామెంట్లు చేయడానికి ఫుల్ స్టాప్ పెడుదాం.

**సాయంతో తృప్తి...**

సిటీ కల్చర్ అపార్ట్మెంట్ల సంస్కృతి వచ్చాక ఎవరికి వారే అన్న ధోరణి పెరిగింది. ఏళ్ల తరబడి పక్కపక్కకే ఉన్నా పరిచయాలు లేని పరిస్థితి. ఆపదలో ఉన్నవారిని అదుకోవాలి. సేవ చేయడంలో ఎదుటివారి కళ్లలో కనిపించే ఆత్మీయత ముందు ఏది సరిరాదు.

## టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు?

### వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్

### అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే అవకాశం

### హర్షిత్ రాణా, కుల్దీప్ పై వేటు పడే చాన్స్

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లోనూ వెనుకంజలో నిలిచిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. హెూబర్ట్ వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్ల మధ్య తొలి టీ20 వర్షార్పణం కాగా.. రెండో టీ20లో ఆసీస్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. చెత్త బ్యాటింగ్ భారత్ 125 పరుగులే చేయగా.. ఆసీస్ మరో 40 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.పరిస్థితులు అంచనా వేయకుండా దూకుడుగా ఆడటం టీమిండియాకు నష్టం చేసింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోవడంతో కోలుకోలేకపోయింది. ఈ క్రమంలోనే మూడో టీ20లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. మరోవైపు ఆస్ట్రేలియా మాత్రం మూడో టీ20 కూడా గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలనుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.రెండో టీ20 ఓటమి నేపథ్యంలో టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా టాప్ టీ20 బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాను తొలి రెండు టీ20లు ఆడించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. బ్యాటింగ్ డెప్త్ కోసం హర్షిత్ రాణాను ఆడించిన టీమిండియా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రెండో టీ20లో హర్షిత్ రాణా బ్యాట్‌తో రాణించినా బౌలింగ్‌లో తేలిపోయాడు. ఈ క్రమంలో హర్షిత్ రాణాను తప్పించి అతని స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్ ఉంది.రెండో టీ20లో ధారళంగా పరుగులిచ్చిన కుల్దీప్ యాదవ్‌ను తప్పించి అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించవచ్చు. పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలంగా ఉండటంతో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు అవసరం లేదనే అభిప్రాయం కలుగుతోంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సత్తా చాటుతుండటంతో కుల్దీప్ యాదవ్‌ను బెంచ్‌కు పరిమితం చేయడమే ఉత్తమమనిపిస్తుంది. ఒకవేళ కుల్దీప్ యాదవ్‌ను కొనసాగించాలనుకుంటే హర్షిత్ రాణా స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగుతాడు.బ్యాటింగ్‌లో విఫలమైనా పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. ఓపెనర్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బరిలోకి దిగనున్నారు. రెండో టీ20లో బ్యాటర్లంతా విఫలమైన వేళ అభిషేక్ శర్మ ఒంటరి పోరాటం చేశాడు. శుభ్‌మన్ గిల్ కూడా చెలరేగాల్సి ఉంది. ఈ ఇద్దరూ పవర్ ప్లే పూర్తయ్యే వరకు క్రీజులో ఉంటే టీమిండియాకు తిరుగుండదు.మూడో స్థానంలో బరిలోకి దిగిన సంజూ శాంసన్ తీవ్రంగా నిరాశపర్చాడు. అతను తన సత్తా చాటాల్సిన అవసరం ఉంది. తొలి టీ20లో చెలరేగిన సూర్యకుమార్ యాదవ్.. రెండో టీ20లో మాత్రం రాణించలేకపోయాడు. అతను కూడా సత్తా చాటాల్సి ఉంది. తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్ కూడా చెలరేగాల్సి ఉంది. స్పెషలిస్ట్ పేసర్‌గా బుమ్రా సత్తా చాటగా అతనికి అర్ష్‌దీప్ సింగ్ అండగా నిలవనున్నాడు.

ఆస్ట్రేలియాతో మూడో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, సంజూ శాంసన్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్/హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా

## రాష్ట్రస్థాయి నృత్య పోటీలను విజయవంతం చేయండి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31:**

జిల్లా సమాచార పౌర సరఫరా సంబంధాల శాఖ సహాయ సహకారాలతో శ్రీ సాయి నాట్య కళానిలయం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవనంలో జనవరి 11న సంక్రాంతి సంబరాలు 2026లో భాగంగా నిర్వహించు రాష్ట్ర స్థాయి నృత్య పోటీలను



విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపిక్, పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) ఎం కృష్ణమూర్తి చేతుల మీదుగా పోటీల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 9848124094,8688885222,8488885222 సెల్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్లు అడ్డగూరి లక్ష్మణ్(లక్కీ), ఎల్పుల రమేష్ బాబు, అడ్లూరి గిరి, ఎం అశ్విని, కాపూడి వసుధ, బండారి రాజు లు పాల్గొన్నారు.

## పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

### విభజన చట్టం ప్రకారం వస్తువుల పంపిణీ

**హైదరాబాద్, అక్షర కలం,**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ ఏర్పాటు అయింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలో ఉంచిన పురాతన వస్తువుల విభజన కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వస్తువుల పంపకం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ ఛైర్ పర్సన్‌గా రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి నియామకం జరిగింది. కన్వీనర్‌గా పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది. కమిటీలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చరిత్ర విభాగ విశ్రాంత హెచ్ వోడీ ప్రొఫెసర్ వకులా భరణం రామకృష్ణతో పాటు పురావస్తు శాఖ, మ్యూజియంలో ఉన్నత హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు అధికారులు ఉన్నారు. పురాతన వస్తువుల విభజన కోసం తెలంగాణ రాష్ట్ర కమిటీలతో కొత్తగా ఏర్పాటైన కమిటీ సమావేశం కానుంది. రాష్ట్రానికి చెందిన పురాతన వస్తువులను గుర్తించి, ఎంపిక, పర్యవేక్షణ, పంపిణీకి ఈ కమిటీ చర్యలు తీసుకోనుంది. పురాతన వస్తువులను రాష్ట్రాక్రి బదిలీ చేయడం సహా మ్యూజియంలో భద్ర పరిచే చర్యలు తీసుకోనుంది. ఇందుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని పురావస్తు , మ్యూజియంల కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## స్కిల్స్ యూనివర్సిటీలో వెయ్యి మందికి చేరిన శిక్షణ పొందిన విద్యార్థులు

హైదరాబాద్‌లోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన విద్యార్థుల సంఖ్య వెయ్యికి చేరుకుంది. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగా లకు సరిపోయే నైపుణ్యాన్ని అందించే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి గత ఏడాది ఆగస్టు 1న శంకుస్థాపన చేశారు. ఈ యూనివర్సిటీని పీపీపీ విధానంలో నిర్వహిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛాన్సలర్‌గా, విశ్రాంత ఐఏఎస్ అధికారి సుబ్బారావు వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీని పర్యవేక్షిస్తోంది.పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డుకు ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో తాత్కాలిక క్యాంపస్ నిర్వహిస్తున్నారు. లాజిస్టిక్స్, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్, ఫార్మా, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాల్లో స్వల్పకాలిక, సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా శిక్షణ ఇస్తున్నారు. మైక్రోసాఫ్ట్, రెడ్డీస్ ల్యాబ్స్, ఏఐజీ, అపోలో ఆసుపత్రులు, జీఎంఆర్ కార్గో వంటి సంస్థలు యూనివర్సిటీలో భాగస్వామ్యమయ్యాయి.

# ఆపరేషన్ చబుత్రతో నల్గొండ జిల్లాలో నేరాల కట్టడి

రెండు రోజుల్లో 300 మందికి పైగా కౌన్సిలింగ్

337 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

అక్షరకలం నల్గొండ



నల్గొండ జిల్లా వ్యాప్తంగా నేరాలు, రోడ్డు ప్రమాదాలు, యువతలో పెరుగుతున్న చెడు అలవాట్లకు కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ చబుత్ర కార్యక్రమం స్పష్టమైన ఫలితాలు ఇస్తోందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. గత రెండు రోజుల వ్యవధిలో జిల్లావ్యాప్తంగా 300 మందికి పైగా యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. పట్టుబడిన వారిలో అధిక శాతం యువకులే ఉండటం గమనార్హం అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై దృష్టి సారించడం జరిగింది.ఈ క్రమంలో 337 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అలాగే 62 పెట్టీ కేసులు నమోదు కాగా, అందులో 54 మందిని కోర్టులో హాజరు పరచడంతో రూ.56 వేల జరిమానా విధించబడింది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటూ 100కు పైగా వాహనాలను సీజ్ చేసి మొత్తం 481 ట్రాఫిక్ చలాన్లు విధించి రూ.3,51,665 జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు.గత మూడు రోజులుగా నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ పట్టణాల్లో అర్ధరాత్రి వేళ 30 ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహించి పట్టణాలను అష్టదిగ్బంధం చేసి జల్లెడ పట్టే విధంగా చెకింగ్‌లు చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ సహాయంతో మత్తు పదార్థాల కోసం తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్ వల్ల పట్టణాల్లో నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల తగ్గుదల కనిపిస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో ఆపరేషన్ చబుత్రను డిసెంబర్ 31 వరకు కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారు, అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతూ న్యూసెన్స్ సృష్టించే ఆవారా, పోకిరీలపై మరింత కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రానున్న డిసెంబర్ 31వ తేదీని నల్గొండ జిల్లా ప్రజలు పోలీస్ శాఖ సహకారంతో యాక్సిడెంట్ ఫ్రీ, ఇన్సిడెంట్ ఫ్రీ గా మార్చాలని ఎస్పీ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంట్లోనే జరుపుకోవాలని సూచించారు. యువత తమ జీవితాలను సరైన దిశలో నడిపించి, తల్లిదండ్రులకు గర్వకారణంగా మారుతూ, సమాజానికి ఉపయోగపడే విధంగా 2026వ సంవత్సరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆత్మకూర్ (ఎం) అక్షరకలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్లందరికీ బీర్ల ఫౌండేషన్ సభ్యులు బత్తిని ఉప్పలయ్య, బలరాం చేతుల మీదుగా పార్టీలకు అతీతంగా నూతనంగా గెలుపొందిన మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు నూతన సంవత్సర స్పెషల్ గ్రీటింగ్స్ కార్డ్స్, క్యాలెండర్, స్వీట్ బాక్స్ లు పంపిణీ చేసారు. సర్పంచులందరూ ప్రజాసేవలో ఉండాలని గ్రామాల అభివృద్ధి సంక్షేమ పనుల్లో భాగస్వాములు కావాలని వారికి తమ సహకారం ఉంటుంని హామీ ఇచ్చినట్లు బీర్ల ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిది

.:సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల నూతన సంవత్సరంలో రైతులకు మహర్దశ పట్టేలా ప్రజా ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించిన మంత్రి తుమ్మల

# బుద్ధవనం సందర్శించిన వియత్నాం బౌద్ధ భిక్షువులు

అక్షర కలం నాగార్జునసాగర్ ..



వియత్నాం దేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు బౌద్ధ బిక్షునీలు బుధవారం బుద్ధవనాన్ని సందర్శించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని బౌద్ధ అధ్యయన కేంద్రంలో పరిశోధన చేస్తున్న వియత్నాం బౌద్ధ భిక్షువులు మరియు భిక్షునీలు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నాగార్జున కొండ మహాస్తూపాన్ని అలాగే మ్యూజియం లోని చారిత్రక శిల్పాలను సందర్శించిన అనంతరం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనాన్ని సందర్శించారు. వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్రలు స్వాగతం పలికి బుద్ధవనం విశేషాలని వివరించారు. త్రీరత్న, దాతు పూజ నిర్వహించిన అనంతరం మహా స్తూపం సమావేశ మందిరంలో లఘు చిత్రాన్ని వీక్షించారు. వీరికి బుద్ధ వనం వివరాలు తెలియచేసే బ్రోచర్లను అందజేశారు.

# సీపీఎం సానుభూతి పరుడు గోపుల్ కు మాజీ సీపీఎం నాయకుల నివాళులు

అక్షర కలం /ఖమ్మం నగరం:



సీపీఎం సానుభూతి పరుడు కాంట్రాక్టర్ బోడ గోపుల్ మంగళవారం హైదరాబాద్ లో అనారోగ్యంతో మృతిచెందారు . మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం లోని వారి స్వగృహం దగ్గర పార్థీవ దేహాన్ని ఖానాపురం హవేలీ సీపీఎం మాజీ కార్యదర్శి కోదాటి గిరి,ధనియాకుల నాగేశ్వరరావు,ఖమ్మం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వంజాకు లక్ష్మి నారాయణ,వడ్డెబోయిన నర్సింహారావు,హవేలీ మాజీ సిపిఎం కార్యదర్శి మారగాని సుదర్శన్, యాకూబ్ పాషా,చిలకల వెంకటేశ్వర్లు, మేదరమెట్ల స్వరూపారాణీ, కోదాటి వాణి, మాజీ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం వారి పార్థీవ దేహాన్ని స్వగ్రామం వి.యం. బంజర తీసుకెళ్ళారు.

# కృష్ణయ్య దూకాడు రంగానికి ఎదురింకా లేదు సింహానికి.. కృష్ణుడి ఔదార్యం..

చౌదరిగుడా మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు కు భూమి పూజ..

సొంత ఖర్చులతో శాశ్వత బస్టాండ్ ఏర్పాటు చేయిస్తున్న కేకే కృష్ణ..

ప్రయాణికుల కష్టాలకు చెల్లు చీటీ



అక్షర కలం షాద్నగర్

రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడ మండల్ :ఎర్రటి ఎండలో నిలబడి గంటల కొద్దీ ఎదురు చూసే ప్రయాణికులకు ఊరట కలిగిస్తూ బస్టాండు నిర్మించేందుకు దాత ఔదార్యంతో ముందుకు వచ్చారు.. మండల కేంద్రమైన జిల్లేడు చౌదరిగుడాలో ఈ బస్టాండును నిర్మిస్తున్న ఆ దాత పేరు కేకే కృష్ణ. కాంగ్రెస్ పార్టీ నాయకుడైన కేకే కృష్ణ రియల్ ఎస్టేట్ వ్యాపారాలలో కూడా ముందున్నాడు. చౌదరిగుడా మండల కేంద్రం అయినప్పటికీ ఇక్కడ కనీసం బస్టాండు ఏర్పాటు కూడా లేదు. రహదారులపైకే బస్సులు వస్తాయి. ఆ బస్సుల కోసం గంటలకొద్దీ ప్రయాణికులు



ఎండలో పడిగాపులు పడవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో బస్టాండ్ నిర్మిస్తానని గతంలో హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ నెరవేరకపోవడంతో కేకే కృష్ణ ముందుకు వచ్చి శాశ్వత బస్టాండ్ ను ఏర్పాటు చేస్తున్నారు. సొంత ఖర్చులతో ఈ శాశ్వత బస్టాండ్ నిర్మాణం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా పంచాయతీ భవన నిర్మాణానికి కూడా ముందు రేకుల షెడ్డు ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వ భవన నిర్మాణం పూర్తి అయ్యేవరకు దీనిని కొనసాగిస్తామని వెల్లడించారు. కేకే కృష్ణ ఔదార్యం పట్ల మండల ప్రజలు, మహిళలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. కేకే కృష్ణ పెద్దమనసుతో రంగంలోకి దిగి శాశ్వత బస్టాండ్ ఏర్పాటుకు సొంత నిధులతో ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని సర్పంచ్ శ్వేతా చంద్రబాబు తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ భవనం లేకపోవడం పై స్పందిస్తూ ప్రజలకు అధికారులకు అందుబాటులో ఉండేందుకు పాలన కోసం ప్రభుత్వ భవనం నిర్మాణం అయ్యేంతవరకు రేకులతో కూడిన తాత్కాలిక భవన ఏర్పాటును చేస్తామని కేకే హామీ ఇచ్చారనీ కేకే కృష్ణ ఔదార్యాన్ని పలువురు ప్రశంసించారు. కృష్ణయ్య రంగంలోకి దూకితే ఎదురింకా లేదు ఆ సింహానికి అంటూ ఆ కిక్కే వేరని మండల ప్రజలు అనుకుంటున్నారు.

# జిల్లాలో సరిపడా ఎరువులు

అక్షరకలం సూర్యాపేట

ఈరోజు రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ బి. నరసింహ రావు గారు సూర్యాపేట మండలం లో నీ మన గ్రోమోర్ సెంటర్ మరియు వివిధ ఎరువుల డీలర్ షాప్స్ తనిఖీ చేశారు యూరియా అమ్మకాలు రైతులకు ఏ విధంగా జరుగుతుందని రైతుల వివరాలు తెలుసుకొన్నారు. రైతులకు సరిపడా యూరియా ఉందని రైతులు అవసరానికి మించి ఎరువులు తీసుకోరాదు సిఫార్సు మేరకు ఎరువులు తీసుకోవాలని రైతులకు తెలిపారు యాసంగి 2025 సీజన్ కు ప్రస్తుతం జిల్లాలో



9826 మె.ట. యూరియా రైతులకు సరఫరా చేయుటకు వివిద సొసైటీలు, డీలర్లు, ఎన్ డి సి ఎం ఎస్ ఏ ఆర్ ఎస్ కె మార్క్ఫెడ్ గోధాంలలో అందుబాటులో ఉంది. ఈ రోజు వరకు 34731మె.ట యూరియా రైతులకు పంపిణీ చేయటం జరిగింది. యాసంగి 2025 సీజన్ కు గాను సూర్యాపేట జిల్లాలోని రైతులకు సకాలంలో ఎరువులు, సరఫరా చేయుట సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచేవిధంగా ప్రభుత్వం అన్ని కేంద్రాల్లో యూరియా నిల్వలను ఉంచుతున్నారు.జిల్లాలో ఈ యాసంగి 2025 సీజన్ కు సరిపడిన అన్నీ ఎరువులు అందుబాటులో ఉన్నట్లుగా నిర్ధారించనైనది.రైతులకు



సకాలంలో యూరియా అందజేయుటకు అన్నీ రకాల ఏర్పాట్లు చేయటం జరిగింది జిల్లాలో 544 సెంటర్ ల ద్వారా యూరియా పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేయటం జరిగింది .కావున రైతులు ఎవ్వరూ ఆందోళన చెందల్సిన అవసరం లేదు అవసరానికి తగ్గట్టుగా సకాలంలో యూరియా పంపిణీ చేయుటకు అన్నీ ఏర్పాట్లు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి గారు మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ ,ఏవో టెక్నికల్ సునీత,ఎరువుల డీలర్ మరియు రైతుల పాలుగున్నారు

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అక్షరకలం



నిర్మల్ జిల్లా ప్రజలందరికీ, జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం 2026 జిల్లా ప్రజల జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.గత ఏడాదిలో జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో అధికారులు అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో జిల్లా వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు.రాబోయే సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించి, జిల్లాను అన్ని రంగాల్లో ముందువరుసలో నిలిపేలా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, 2026 సంవత్సరం జిల్లాకు మరింత అభివృద్ధి, సమృద్ధిని తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# సంగారెడ్డి ఆర్డీవోగా పాండు బాధ్యతల స్వీకరణ



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం

..సంగారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి గా ఆర్ పాండు బాధ్యతలు స్వీకరించారు.నూతన ఆర్డీవో కు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు.

# సీఎం రేవంత్ ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలి

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్ శివసేన రెడ్డి

విధుల్లో ఆలసత్వం వహించిన వార్డెన్ సస్పెండ్







హైదరాబాద్: ( అక్షర కలం స్పోర్ట్స్ న్యూస్):

తెలంగాణ స్పోర్ట్స్అథారిటీ చైర్మెన్ శివసేనరెడ్డి ఈరోజు హకీంపేట లో ఉన్న తెలంగాణ క్రీడా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. అన్ని క్లాస్ రూములు తిరిగి విద్యార్థులతో సంభాషించారు. తరగతి గదులను కిచెన్ రూమ్ ను పరిశీలించారు.అక్కడే పిల్లలకు కలిసి భోజనం చేశారు.అనంతరం అధికారులు కోచులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల్లో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ ప్రేమలత ( అవుట్ సోర్సింగ్ ) ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.పాఠశాలకు ఇబ్బంది కలిగిస్తున్న నర్సరీ నిర్వహణను తొలగించాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులకు ట్రాక్ సూట్ లు పంపిణీ చేశారు. ఇటీవల జరిగిన 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ లో ఫెన్సింగ్ లో జాతీయ పతకం సాధించిన క్రీడాకారిని అక్షర శ్రీ ని అయన సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు క్రీడలు అందజేయాలన్న లక్ష్యంతో నూతనంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారి సూచనల మేరకు అధికారులంతా పనిచేయాలని, విధుల్లో ఆ లక్ష్యం, అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు. రాష్ట్రంలో క్రీడా పాఠశాలలకు దిక్సూచిగా ఉండాల్సిన హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో సౌకర్యాలు మెరుగుపరచడానికి కృషి చేస్తున్నామని అందుకు తగినట్టుగా కోచులు అధికారులతో పాటు విద్యార్థినీ విద్యార్థులే కాక వారి తల్లిదండ్రులు కూడా నడుచుకోవాలని సూచించారు. హకింపేట తో పాటు రాష్ట్రంలో స్పోర్ట్స్ స్కూళ్లను అకాడమీ లను ఆకస్మికంగా సందర్శించి లోటుపాట్లు ఎదురైతే సరిదిద్దుతామని సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి శ్రీమతి మమత కోచ్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## గువ్వల లక్ష్మికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ"

అక్షర కలం/ పాలేరు:



పాలేరు నియోజకవర్గ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కాలనీ కి చెందిన గువ్వల లక్ష్మీ కాలు కి ఆపరేషన్ అయింది ఏ పనికి వెళ్లలేక, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నరని రిపోర్టర్ రామక్రిష్ణ ద్వారా విషయం తెలుసుకున్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు తుంబురు దయాకర్ రెడ్డి సలహామేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు "చల్లా కృష్ణ " కుటుంబాన్ని పరామర్శించి , ఖర్చుల నిమిత్తం కుటుంబానికి " తమ వంతు సహాయంగా చల్లా కృష్ణ 5,000/ రూపాయలు కుటుంబసభ్యులకు అందజేశారు. వారి కుటుంబానికిఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగంది .

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# నారాయణపురం నుండి పేరువంచ బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





## నారాయణపురం ఆలయంలో ప్రత్యేక పూజలు.

## పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, ఎమ్మెల్యే

**అక్షర కలం/ సత్తుపల్లి**

కల్లూరుమండలం,నారాయణపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నారాయణపురం నుండి పేరువంచ కు 7 కోట్లు వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే బిటి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు.రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, కల్లూరు ఆర్డీవో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ , అధికారులు మరియు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు నారాయణపురం గ్రామ నాయకులు పేరువంచ సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ పరిమి కృష్ణ వేణి భరత్ పాల్గొన్నారు.

# ఎర్రబోడు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కురసం శ్రీను, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి**

**అక్షర కలం/ కారేపల్లి:**



కారేపల్లి: మండలంలోని ఎర్రబోడు గ్రామ పంచాయతీ ప్రజలందరికీ సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి కురసం శ్రీను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతీ ఒక్కరూ కష్టాలను అధికమించి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**అక్షరకలం - నల్గొండ**

నూతన సంవత్సరం 2026 సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం అనే లక్ష్యాలతో మరింత వేగంగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు.ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా కల్పించే విధానాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.నూతన సంవత్సరం ప్రజల ఆశలు, ఆకాంక్షలను సాకారం చేసే సంవత్సరంగా నిలవాలని, ప్రజలందరి సహకారంతో తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల పద్మనాయక కళ్యాణమండపం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో పాటు మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు



చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పేదింటి ఆడపిల్ల పెళ్లికి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా నగదు అందజేస్తుందని తెలిపారు. మంచిర్యాల మండలానికి చెందిన 95 మంది, హాజీపూర్ మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపారాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో ప్రోత్సహిస్తూ, పెట్రోల్ బంకులు, సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, హాజీపూర్ మండల తహశీల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్ రావు దేశ్ పాండే, సంబంధిత అధికారుల పాల్గొన్నారు.



# నిరంతర కృషికి అభినందన

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31:**



విద్యాభివృద్ధి పట్ల ప్రత్యేక నిబద్ధతతో, నిరంతర అధ్యయనానికి నిదర్శనంగా 34 పుస్తకాలు చదివి, విద్యార్థులకు సేవలందిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు మోకెనపల్లి శ్రీనివాస్ ను, క్రమశిక్షణ, బాధ్యత, అంకితభావంతో నిరంతర సేవలతో విద్యా వ్యవస్థకు ఆదర్శంగా నిలిచి ఒక్క రోజు కూడా సెలవు పెట్టకుండా సేవలందించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శివ రామ కృష్ణను, న్యాయసేవల్లో నిజాయితీ, సమన్వయ దృక్పథంతో ప్రజలకు న్యాయం అందిస్తున్న లీగల్ మీడియేటర్, అడ్వకేట్ రాజలింగు మోతె లను బుధవారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం కార్యాలయంలో సన్మానించారు.

# అభివృద్ధి పనులపై ప్రచారం అవుతున్న అంశాలు అవాస్తవం

## ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తాం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ సంచాయ్ జన బాగీదారి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎంపికై అవార్డు పొందిందని, సోషల్ మీడియాలో జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అంశాలు పూర్తిగా అవాస్తవమని, ఈ విషయంలో ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జల్ సంచాయ్ జన బాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేస్తేనే జాతీయస్థాయిలో గుర్తింపు లభించి జిల్లాకు అవార్డు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి పనుల పురోగతి ఫోటోలను సంబంధిత పోర్టల్ లో అప్ లోడ్ చేయడంతో పాటు పనుల జియో టాగింగ్ జరిగిందని తెలిపారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై నెల రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ బృందం రాండం విజిట్ చేసి పనులను నిర్ధారించిన తరువాత ఫోటోలు అప్ లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సహాయం లేకుండా ప్రజలు వ్యక్తిగతంగా చేసుకున్న పనులకు సంబంధించి పబ్లిక్ పోర్టల్ లో ఫోటోలు అప్ లోడ్ చేయవచ్చని, అంతేకాకుండా క్యాచ్ ద రైన్ పథకంలో సైతం పథకానికి సంబంధించిన ఫోటోలను అప్ లోడ్ చేయవచ్చని, ఈ క్రమంలో ఎవరైనా తప్పుగా పోర్టల్ లో ఫోటో అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. జల్ సంచాయ్ జన బాగీదారి కార్యక్రమంలో పనులు పూర్తి స్థాయిలో జరిగి ఎంబి, మస్టర్ లను నిర్ధారించిన అనంతరం ఫోటోలు అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో వస్తున్న ఫోటోలకు, అవార్డుకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా జిల్లా యంత్రాంగానికి అప్రతిష్ట తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అవాస్తవాలను నమ్మవద్దని, అవాస్తవ వార్తలను ఎవరు ప్రచారం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31:**

జిల్లాలోని మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతు దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రైతుల వేషాధారణలో కూరగాయలను అమ్ముతూ, వివిధ కూరగాయలను పండించే విధానాన్ని వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లాడుతూ, దేశానికి అన్నం పెట్టే రైతును గౌరవించడం మనందరి బాధ్యత అని, మనం తినే తిండి వెనక రైతు పడే కష్టం మర్చిపోకూడదని తెలిపారు. వృత్తులన్నింటిలోకి ప్రపంచ ఆకలి తీర్చే వ్యవసాయం అనేది చాలా గొప్పదని, అలాంటి వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న రైతులందరికీ మనం ఎప్పటికీ ఋణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంను నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజిఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు నూకల సునీత, తిరుమల, ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు ఐ హెప్సిబా, సునీత, మంగ దేవి, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాంటిసోరి పాఠశాలలో రంగవల్లి పోటీలు

## గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 31 అక్షర కలం ప్రతినిధి:-**



పట్టణంలోని మాంటిసోరి హైస్కూల్లో ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 నాడు స్కూలు ఉపాధ్యాయులు రంగవల్లి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ముగ్గుల పోటీ లో పాల్గొని, గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పోలు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేసారు, విద్యార్థులు అందరూ గత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ, కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. సందర్భంగా స్కూలు కరస్పాండెంట్ పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాంటిసోరి స్కూల్ లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రంగవల్లి పోటీలు నిర్వహించామని, నూతన సంవత్సర వేడుకలు విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని, మందమర్రి పట్టణ ప్రజలకు శ్రేయోభిలాషులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల, పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



అక్షరకలం –నల్గొండ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగోని మాధవి జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యగ్గిడి సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మాధవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యగ్గిడి సుజాత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమం తో పాటు మహిళాభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మహిళలను అన్ని రంగాలలో రాణించే విధంగా మహిళా కాంగ్రెస్ తరపున కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోలేపల్లి రుద్ర, జిల్లా నాయకులు చింతపల్లి సదాలక్ష్మి, మండల అధ్యక్షురాలు స్వరూప రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కల లలిత, పట్టణ ప్రధాన కార్యదర్శి మహాలక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..



నూతన సంవత్సరం సందర్భంగా సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కొత్త సంవత్సరం సంగారెడ్డి జిల్లా ప్రజలందరికీ శుభప్రదంగా, విజయవంతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ రేఖ వెంకటరెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి అక్షర కలం



చెర్యాల గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అధికారులు, మిత్రులకు శ్రేయోభిలాషులకు చెర్యాల గ్రామ సర్పంచ్ రేఖ వెంకట్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా దేవుడు ఎల్లవేళలా ప్రజలకు తోడుగా ఉండి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గడిచిన కాలం అంతా ప్రజలను కాపాడినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ, నూతన సంవత్సరంలో ప్రభుత్వం ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా కోరుకుంటున్నానని వారు తెలిపారు.

# నేడు ముసాయిదా ఓటర్ జాబితా విడుదల

మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్

మున్సిపల్, నల్గొండ తాసిల్దార్, కలెక్టరేట్ కార్యాలయం నోటీస్ బోర్డుపై జాబితా

పట్టణ ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు జాబితాను తనిఖీ చేసుకోవాలి

అభ్యంతరాలు ఉంటే ఈనెల 5 వరకు తెలపవచ్చు

అక్షరకలం నల్గొండ




రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నల్గొండ మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను నేడు (గురువారం) ఉదయం 11:00 గంటలకు అధికారికంగా విడుదల చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఓటరు జాబితాను మున్సిపల్ కార్యాలయం తో పాటు, నల్గొండ తహసీల్దార్, జిల్లా కలెక్టర్ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ?ఈ ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా, లేదా ఇతర వివరాలలో ఏవైనా తప్పులు ఉన్నా, లేదా అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 1 నుండి 5 వరకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించడంలో భాగంగా ఈ ప్రక్రియను చేపడుతున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ?నల్గొండ పట్టణ ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ఓటరు జాబితాను తనిఖీ చేసుకోవాలని ఆయన కోరారు.

# నల్గొండ డీసీసీ అధ్యక్షుడికి తీవ్ర అవమానం

అక్షరకలం - చందూరు

నల్గొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో మరోసారి వర్గ విభేదాలు భగ్గుమనగా, జిల్లా డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేతకు పోలీసుల నుంచి ఘోర అవమానం ఎదురైంది. చందూరు మున్సిపాలిటీ పరిధిలోని బి.ఆర్.సి ఫంక్షన్ హాల్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇటీవల మరణించిన తుమ్మలపల్లి మాజీ సర్పంచ్ బోయపల్లి సురేందర్ గౌడ్ దశదిన కర్మకు ముందే హాజరైన కైలాస్ నేత, అక్కడికి వచ్చిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని, సర్వోత్తమ్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. కానీ మంత్రి కోమటిరెడ్డి రాగానే పరిస్థితి మారిపోయింది. మంత్రి సహా ఇతర నాయకులు నివాళులర్పించడానికి వేదికపైకి వెళుతుండగా, వారి వెంటే వెళుతున్న కైలాస్ నేతను స్థానిక సీఐ ఆదిరెడ్డి అడ్డుకుని, 'మీరు రావొద్దు' అంటూ పక్కకు నెట్టేయడం



తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఇది ప్రభుత్వ సభ కాదు, పార్టీ మీటింగ్ కాదు. కేవలం ఒక ప్రైవేట్ కార్యక్రమమే అయినప్పటికీ, సాక్షాత్తూ అధికార పార్టీ జిల్లా అధ్యక్షుడిని ఇలా బహిరంగంగా అడ్డుకోవడం, వేదికపైకి వెళ్తున్న అందరినీ అనుమతించి కేవలం కైలాస్ నేతను మాత్రమే నిలువరించడం వెనుక మంత్రి కోమటిరెడ్డి హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తనకు డీసీసీ పదవి వచ్చినప్పటి నుంచి మంత్రి కోమటిరెడ్డి తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, పోలీసులను అడ్డుపెట్టుకుని తనను కుట్రపూరితంగా అవమానిస్తున్నారని కైలాస్ నేత ఆవేదన వ్యక్తం చేయగా, సొంత పార్టీ నాయకుడి పట్ల పోలీసుల అత్యుత్సాహంపై కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# శివ మారుతీ గీతా అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ

కేశంపేట మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి వివాహ వార్షికోత్సవ సందర్భంగా కార్యక్రమం



అక్షర కలం షాద్నగర్

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్: షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని శివ మారుతీ గీతా అయ్యప్ప స్వామి దేవాలయంలో 44వ రోజు అయ్యప్ప స్వాముల దీక్ష సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కేశంపేట మాజీ జడ్పీటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై, ముందుగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిని శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, ప్రతాప్ రెడ్డి, రాయికల్ శ్రీను, శ్రీధర్ రెడ్డి, జంగ నర్సింహులు, రేటికల్ నందీశ్వర్, అనసూయమ్మ, దాస కృష్ణయ్య, వెంకటేష్ గౌడ్ స్వామి, కోటిలింగం గౌడ్ స్వామి, మార్గం రాజేష్, గోలేపు రాఘవేందర్, తొండుపల్లి శ్రీచరణ్ రెడ్డి, దిలీప్, గంగమోని సత్తయ్య, నవీన్, రమేష్, మహేష్ గౌడ్, ప్రకాష్ చారి తదితరులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి భక్తులతో దేవాలయం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది.


# గ్రంథాలయమా.. లేక ఇత్తడి కర్మాగారమా

చందూరు లైబ్రరీలో అటెండర్ నిర్వాకం..

దద్దరిల్లుతున్న ప్రాంగణం

బిందెల తయారీ శబ్దాలతో బెంబేలెత్తుతున్న పాఠకులు

అక్షరకలం, చందూరు




ప్రశాంతతకు, విజ్ఞానానికి నిలయంగా ఉండాల్సిన గ్రంథాలయం కాస్తా ఇత్తడి సామాన్ల తయారీ కేంద్రంగా మారిపోయింది. చందూరు గ్రంథాలయంలో అటెండర్ చేస్తున్న పనులు ఇప్పుడు పుస్తక ప్రియులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు నరకం చూపిస్తున్నాయి.

### అసలేం జరిగిందంటే...

చందూరు గ్రంథాలయంలో విధులు నిర్వర్తించాల్సిన అటెండర్, తన విధిని పక్కనపెట్టి లైబ్రరీని తన సొంత వర్క్‌షాప్‌గా మార్చుకున్నాడు. గ్రంథాలయ ఆవరణలోనే ఇత్తడి బిందెలు తయారు చేస్తూ, పెద్ద పెద్ద శబ్దాలతో హల్ చల్ చేస్తున్నాడు. పేపర్ చదవడానికి వచ్చే వృద్ధులు, చదువుకోవడానికి వచ్చే విద్యార్థులు ఆ శబ్దాలను భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### చెవులకు తూట్లు పొడిచేలా..

సాధారణంగా గ్రంథాలయంలో గుండు సూది కింద పడితే వినిపించేంత నిశ్శబ్దం ఉండాలి. కానీ, ఇక్కడ మాత్రం సుత్తి దెబ్బల మోత మోగుతోంది. “కాసేపు పేపర్ చదువుదామని వస్తే.. ఈ శబ్దాలతో తల పగిలిపోతోంది, ఏకాగ్రత దెబ్బతింటోంది” అని పలువురు పాఠకులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటెండర్ తీరుపై ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు.

### అధికారులు స్పందించాలి..

ప్రభుత్వ వేతనం తీసుకుంటూ, ప్రభుత్వ భవనాన్ని సొంత వ్యాపారానికి వాడుకోవడమే కాకుండా.. ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న అటెండర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు వెంటనే స్పందించి, చందూరు గ్రంథాలయంలో తిరిగి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని పాఠకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్వామి శరణం అయ్యప్ప.. అంజన్నే కావాలప్ప.. అంజన్న మళ్లీ గెలవాలని కోరుతూ కార్యకర్త శబరి యాత్ర

అక్షరకలం

స్వామి శరణం అయ్యప్ప.. అంజన్నే మళ్లీ కావాలప్ప.. ఎమ్మెల్యేగా గెలవాలప్ప.. అంటూ ఓ అభిమాని శబరిమల యాత్రకు బయలుదేరాడు. ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బాబు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు వీరాభిమాని. తమ నేత ఓడిపోవడంతో ఆందోళన చెందిన ఆయన వచ్చే ఎన్నికల్లో నైనా తమ నేత ఘనవిజయం సాధించాలని కోరుతూ శబరిమల యాత్ర మొదలు పెట్టాడు. అంజన్న ఉంటేనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తంగడపల్లి శ్రీను, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# దానవాయిగూడెం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన “చల్లా కృష్ణ”..

అక్షర కలం/ దానవాయిగూడెం:



పాలేరు నియోజకవర్గంలో దానవాయిగూడెం 59వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు “చల్లా కృష్ణ” నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రి కార్యాలయం ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి సలహాలు మేరకు దానవాయిగూడెం 59, డివిజన్ ప్రజలందరూ “చల్లా కృష్ణ” నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. తనంతరం దానవాయిగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లి ఉపేందర్ కొండల్, మద్దెల ఫణి , నాగరాజు రెడ్డి, వెంకట్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు బుద్ధుడు ఆద్వర్యంలో బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం గురుస్వామి శ్రీ బెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నార్కట్ పల్లి అయ్యప్ప దేవాలయంలో అమిత్ రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి ఉరుమడ్ల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జన్నపాల శ్రీను ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్, మరియు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పిఓల రీవోక్ పై టీఎస్ యుటిఎఫ్ హర్షం





అక్షరకలం నల్గొండ

గ్రామపంచాయతీ చిన్న కాపర్తిలో జరిగిన ఎన్నికల విషయంలో సస్పెండ్ అయిన ఎలక్షన్ సిబ్బందిని బుధవారం కలెక్టర్ ఆదేశం మేరకు డిపిఓ సస్పెన్షన్ ఆర్డర్లను రద్దు చేశారు. దీనిపట్ల టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బక్క శ్రీనివాస్ చారి, పెరుమాళ్ళ వెంకటేశం ధన్యవాదాలు తెలియజేశారు. దీనిని ఎత్తివేయుటకు ప్రయత్నం చేసిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, నిరంతరం ప్రాతినిధ్యం చేశారు. అందరికీ ధన్యవాలు తెలిపారు.

# పౌర హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ..తహసిల్దార్ శ్రీనివాసు

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్

యాదాద్రిభువనగిరి అక్షరకలం

సమాజంలో అందరూ సమానమే అని, కులం, మతం, వర్ణం పేరుతో వివక్ష చూపితే చట్టప్రకారం నేరమౌతుందని తుర్కపల్లి ఇంచార్జీ తహసిల్దార్ శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం బేతిరాం సర్పంచ్ భుక్యా సంతోష్ నాయక్ అధ్యక్షతన జరిగిన పౌర హక్కుల దినోత్సవం లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో సామాజిక అంశాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న, తహసిల్దార్



కార్యాలయం లో సంప్రదించాలని కోరారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సర్పంచ్, వార్డు సభ్యులకు సహకారం అందించాలని కోరారు. గ్రామంలో బాణామతి, చేతబడి, లాంటి సామాజిక రుగ్మతలను నమ్మకూడద న్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు, బాలకార్మికులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఉప సర్పంచ్ సక్కుబాయి, పంచాయతీ కార్యదర్శి సురేష్, కారోబార్, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్, పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలో తీపి కబురు చెబుతాం

### రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### మంత్రి పొంగులేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ నేతలు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కొత్త సంవత్సరంలో జర్నలిస్టులకు తీపి కబురు చెబుతామని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో బుధవారం రాత్రి ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ నేతలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి, పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం జర్నలిస్టులు అందరికీ సుఖ సంతోషాలతో పాటు, ఆరోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, హరీష్ శ్రీధర్ శర్మ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,పానకాలు, మెట్రో వెంకట రెడ్డి నల్లమోతు శ్రీనివాస్ యాదగిరి రవీందర్ ఉల్లోజు రమేష్ పాల్గొన్నారు

# ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన జిల్లా కలెక్టర్



**అక్షరకలం నల్గొండ నల్గొండ**

జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ బుధవారం నల్గొండ జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# గ్రోమోర్, పిఎసిఎస్ సెంటర్లను సందర్శన

### వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ నరసింహారావు

### యూరియా యాప్ తో రైతుల కష్టాలు చెక్

**అక్షర కలం : చిట్యాల**



నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ ను, పిఎసిఎస్ కేంద్రాన్ని వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ నరసింహారావు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులకు యూరియా కష్టాలు చెక్ తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యూరియా యాప్ ద్వారా ఎలాంటి సమస్యలు ఉండవని, రైతులు యూరియా కోసం బారులు తీరిన క్యూలైన్లలో నిలబడకుండా, యూరియా కోసం పడిగాపులు కాయకుండా ఇంట్లో నుండే సులువుగా ఎరువుల కేంద్రంలో ఎంత యూరియా ఉందో తెలుసుకొని తమకు ఎంత యూరియా అవసరమో అంత యూరియాను బుక్ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ యూరియా యాప్ ను తీసుకు వచ్చిందని అన్నారు. దీనివల్ల రైతులకూ యూరియా కష్టాలు ఇక ఉండబోవని అన్నారు. అంతేకాకుండా యూరియా ఏ ఏ సెంటర్లలో ఎంత మొత్తం నిల్వ ఉందో ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని తమకు నచ్చిన డీలర్ వద్ద నుండి యూరియాను నేరుగా పొందవచ్చునని సూచించారు. ప్రతి ఒక్క రైతు ఈ యాప్ ను తమ మొబైల్లో డౌన్లోడ్ చేసుకొని దీని ద్వారానే యూరియాను సులువుగా పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, నకరికల్ వ్యవసాయ సహాయ సంచాలకులు జానీ మియా, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, ఏఈఓ వాసుదేవ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

అక్షర కలం : చిట్యాల నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న చిన్నకాపర్తి గ్రామంలో గొర్రెలకు, మేకలకు నులిపురుగు నివారణ మందులను చిన్న కాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, ఉప సర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు ఆధ్వర్యంలో గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశువులలో వస్తున్న నులి పురుగు చేత రాష్ట్రంలో పాడిపశువులు ఇబ్బంది పడుతున్నానని వాటి నివారణ కోసం రైతులకు ఉచిత నులి పురుగుల నివారణ మందులను వినియోగించి ప్రతి ఒక్క రైతులు తమ పాడి పశువులను కాపాడుకోవాలని అన్నారు. గ్రామంలోని ఉన్న గొర్రెలకు, మేకలకు ఈ ఉచిత నులి పురుగుల మందులను అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరి సంఘం అధ్యక్షుడు మెట్టు నరసింహ, అభినవ్, సిహెచ్ మల్లారెడ్డి, గోపాలమిత్ర సత్యనారాయణ, వార్డ్ నెంబర్లు వలిగొండ కవిత సత్యనారాయణ పాకాల నరసింహ, రండి నరసింహ, మాజీ ఉప సర్పంచ్ ఆవుల రమేష్, మెట్ట అశోక్ వలిగొండ సోమయ్య, వర్కాల లింగయ్య ,మెట్టు నాగ శంకర్ , రండి వెంకన్న దేశపాక మధు తదితరులు పాల్గొన్నారు



# వన సంరక్షణ సమితితో అటవీ సంరక్షణ...

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### వన సంరక్షణ సమితి బృందాల ఆర్థికాభివృద్ధి కి చర్యలు

### వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

వన సంరక్షణ సమితి తో అటవీ సంరక్షణ, అభివృద్ధికి అటవీ శాఖ కు చక్కటి సహకారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మించిన వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, వన సంరక్షణ సమితిని ప్రోత్సహిస్తే, అడవికి మంచి జరుగుతుందని అన్నారు. కనకగిరి, పులిగుండాల తదితర అటవీ ప్రాంతాల్లో 4 నుండి 5 వన సంరక్షణ సమితులు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇందులో నుండి గుర్తించిన ఒక సమితిని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని వారిని ఆర్థికంగా ప్రోత్సహించడానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు విహారాలకు కోట్లు పెట్టి వెళతారని, మన చుట్టూ విహారానికి అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో పులిగుండాల, కనకగిరి హిల్స్ సుమారు 35 వేల ఎకరాలకు ఒకే బిట్ గా అటవీ ప్రాంతం విస్తరించివుందని తెలిపారు. ఈ ప్రాంతం ఎంతో బాగుందని, విదేశాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాల రేంజ్ లో వీటిని తీర్చిదిద్దే అవకాశం ఉందని అన్నారు. అడవులను రక్షించుకుంటూ, వన్యప్రాణులను కాపాడుకుంటూ, వినోదానికి, గిరిజనులకు ఉపయోగ పడి, లబ్ధి కలిగే విధంగా ప్రోత్సహిస్తూ ప్రణాళిక చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కార్యాచరణకు కావాల్సిన నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అటవీ పరిరక్షణ చాలా అవసరమని, అటవీ పరిరక్షణలో పౌరులుగా మన అందరిపై బాధ్యత ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, 13 లక్షల వ్యయంతో వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని నిర్మించి, ప్రారంభించుకున్నామన్నారు. 35 వేల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కబ్జా, ఆక్రమణ నుండి కాపాడడంలో వన సంరక్షణ సమితి పాత్ర కీలకంగా ఉందన్నారు. వన సంరక్షణ సమితి ఆర్థికాభివృద్ధి కి జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలా సహకారం ఇస్తామన్నారు. కనకగిరి, పులిగుండాల, నీలగిరి పార్క్ లలో వారాంతం గడిపేలా అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, అడవులు, చెట్లు లేకపోతే మానవ మనుగడ లేదన్నారు.



పర్యావరణ పరిరక్షణకు అడవులు ఎంతో అవసరమన్నారు. చెట్ల పెంపకం, వన సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పులిగుండాల, కనకగిరి హిల్స్ ప్రాంతాలను ప్రోత్సహించి అభివృద్ధి చేస్తే, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఆదాయంతో పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. అంతకుముందు మంత్రి పులిగుండాల ఎకో టూరిజం విహారానికి రెండు వాహనాలను ప్రారంభించారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారిచే ఉచితంగా పంపిణీ జ్యూస్, సబ్బులు, విస్తరాకులు తయారీ యూనిట్లను వన సంరక్షణ సమితిలకు అందజేశారు. వన సంరక్షణ సమితి సభ్యులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఎఫ్ డిఓ మంజుల, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత అలాగే పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**అక్షరకలం సూర్యాపేట**

హుజూర్నగర్ పట్టణంలోని వి వి ఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన 53 వ జిల్లా స్థాయి విద్యా, బాల వైజ్ఞానిక ప్రదర్శన-2025 ముగింపు కార్యక్రమమునకు జిల్లా కలెక్టర్ బుధవారం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతక్కువ వయస్సు లోనే విద్యార్థులు సుస్థిర వ్యవసాయం,వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం, గ్రీన్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీ, వినోదాత్మక గణిత నమూనా నిర్మాణం, ఆరోగ్యం పరిశుభ్రత,నీటి సంరక్షణ నిర్వహణ లలో సమస్యలు గుర్తించి నూతన ఆలోచనలతో వినూత్న పద్దతిలో సమస్యలను పరిష్కరించటం అభినందనీయమని తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఈ చిన్నారులు ఇప్పుడే మదర్ బోర్డ్,సెన్సార్, కోతుల బేడద కొరకు పరికరాలు లను ఉపయోగించి సమస్యల పరిష్కరిస్తున్నారంటే రాబోయే 10 ఏళ్ల తర్వాత వారి నూతన ఆలోచనలతో రోబోటిక్స్ ను తయారు చేసే విధంగా ఉపాధ్యాయులు వారికి సైన్స్ అండ్ టెక్నాలజీ పై అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారంతో 2025 సంవత్సరం ముగుస్తుందని 2026 నూతన సంవత్సరం విద్యార్థులకి ఉజ్వల భవిష్యత్ ఉండాలని కోరుకుంటూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు జూనియర్ విభాగం లో 121,సీనియర్ విభాగం లో 133 మంది , ఇన్స్ పెయిర్ 64 మంది విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను కలెక్టర్ విక్షించారు. ఈలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో టెక్నాలజీ పై ఆసక్తి పెరిగి, సమస్య పరిష్కార నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమమునకు ఆర్డీఓ శ్రీనివాసులు, డి ఈ ఓ ఆశోక్, తహసీల్దార్ కవిత, ఎంపిడిఓ సుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఎం ఈ ఓ లు సైదా నాయక్, సలీం షరీఫ్, ఛత్రు నాయక్,జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్,ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు హాజరైనారు.







# బాధ్యతాయుత విధినిర్వహణతో డిపిఓ గా ఆశాలత ప్రజల మన్ననలు పొందారు...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఉద్యోగ జీవితం ముగిసినా, అందించిన సేవాభావం చిరస్థాయిగా నిలుస్తుంది**

**ఖమ్మం డిపిఆర్సీ భవనంలో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత ను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్**




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో గత 31 సంవత్సరాలుగా డిపిఓ ఆశాలత వివిధ హోదాలలో పనిచేస్తూ అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఎన్ఎస్పీ క్యాంప్‌లోని డి.పి.ఆర్.సి. మీటింగ్ హాల్‌లో ఉద్యోగ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆత్మీయాభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి డిపిఓ దంపతులు ఆశాలత కమల్ రాజ్ లను జిల్లా కలెక్టర్ పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ఆశాలత చూపిన నిబద్ధత, క్రమశిక్షణ ఇతర అధికారులకు ఆదర్శప్రాయమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలతో ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు. ఉద్యోగ జీవితం అంతటా అంకితభావంతో పనిచేస్తూ శాఖకు మంచి పేరు తెచ్చారని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు.విధినిర్వహణలో నిరంతరం తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యుల సహకారం కూడా ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆశాలత కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందభరితమైన భావి జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి బి. శ్రీనివాస్, వెంకటపతిరాజు, రాజేంద్ర ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాశీపూర్ సర్పంచ్ కృష్ణ గౌడ్

**సంగారెడ్డి ప్రతినిధి అక్షర కలం**



కాశీపూర్ గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అధికారులు, మిత్రులకు శ్రేయోభిలాషులకు కాశీపూర్ గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా దేవుడు ఎల్లవేళలా ప్రజలకు తోడుగా ఉండి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గడిచిన కాలం అంతా ప్రజలను కాపాడినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ, నూతన సంవత్సరంలో ప్రభుత్వం ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా కోరుకుంటున్నానని వారు తెలిపారు.

# ఖమ్మం మరియు భద్రాద్రి జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి వర్యులు తుమ్మల..

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఉమ్మడి ఖమ్మం మరియు భద్రాద్రి జిల్లా ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబం సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తన శుభాకాంక్షలు తెలియజేశారు.



# అధికారులు నిద్రమత్తు విడాలి

## నియోజకవర్గం అధ్యక్షులు ఏడారి ప్రదీప్

**అక్షర కలం/భద్రాచలం**







గురువారం రోజున భద్రాచల పట్టణం యూత్ కాంగ్రెస్ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి కార్యక్రమాల గురించి మరియు సోషల్ మీడియా గురించి విస్తృతస్థాయి చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాచలం పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్నటువంటి అక్రమ ఇసుక రవాణా గురించి భద్రాచలం నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా మీద ఇటీవలే సోషల్ మీడియా వేదికగా అధికారులకు తెలిపినప్పటికీ అధికారుల నుంచి ఏ విధమైన స్పందన లేకపోగా చర్యలు గాని నేటికీ తీసుకోలేదని, అలాగే క్రింది స్థాయి అధికారులు ఇసుక అక్రమ రవాణా కు సహకరిస్తున్నట్లు ఉంది. అలాగే గత నాలుగైదు రోజులుగా జరుగుతున్నటువంటి ఇసుక అక్రమ రవాణా వీడియోలు ఫోటోలు సైతం సోషల్ మీడియా వేదికగా వస్తూనే ఉన్న రెవెన్యూ అధికారులు ఇటు పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, డయల్ వంద కి చేసిన ఎటువంటి ఫలితం లేదు, అలాగే గత నాలుగైదు రోజులుగా అక్రమ అలాగే దీనికి సహకరిస్తున్న అధికారులు మీద చర్యలు తీసుకునే వరకు పోరాడుతానని తెలిపారు, అక్రమ ఇసుక రవాణా చేసేది ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే వారు అధికార పార్టీ అయినా సరే వారి మీద చర్యలు తీసుకోవాలని ఇటువంటి వారి వలన ప్రజా ప్రభుత్వానికి ప్రజలలో చెడ్డ పేరు రావడమే కాకుండా పార్టీకి కూడా మరిచిపోలేని మచ్చలాగా తయారవుతుందని, కొందరు స్వార్థపరులు వారి స్వలాభం కొరకు కాంగ్రెస్ పార్టీ పేరు వాడుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని దీనికి కొంత మంది అధికారులు సహకరిస్తున్నారని తెలిపారు. త్వరలో ఈ అక్రమ ఇసుక రవాణా మీద వీడియోలు ఫోటోలు మరియు డ్రోన్ విజువల్స్ ఆధారాలతో అందిస్తామని స్థానిక సబ్ కలెక్టర్, కి మరియు ఏ ఎస్పీ,కి ఫిర్యాదు చేసితద్వారాజిల్లాఅధికారులైనటువంటి జిల్లా కలెక్టర్, కి మరియు జిల్లా ఎస్పీ కి ఆధారాలతో కూడినటువంటి ఫిర్యాదును ఇచ్చి అక్రమ ఇసుక రావాలని చేసే వారి మీద మరియు వారికి సహకరించే అధికారుల మీద కఠిన చర్యలు తీసుకునేదాకా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతిరాల అరుణ్ రాజ్, యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అనిల్, టీపీసీసీ (గాంధీ భవన్) సోషల్ మీడియా భద్రాచలం అసెంబ్లీ కోఆర్డినేటర్ పోడుతూరి ప్రేమ్ సాయి, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి భార్గవ్,శ్యామ్,కిరణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

# భద్రాద్రి ఆలయ మాస్టర్ ప్లాన్ పై దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఐ ఏ ఎస్. తో సమీక్షించిన మంత్రి తుమ్మల

**అక్షర కలం/ భద్రాచలం**

జూలై ఇరవై మూడు రెండు వేల ఇరవై ఏడు నుండి ప్రారంభం కానున్న పుష్కర ఏర్పాట్లపై సమీక్ష భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ ఆగమ శాస్త్రం ప్రకారం జరగాలిదశల వారీగా మూడు ఏళ్ళలో విస్తరణ పనులు పూర్తి చేయాలిసీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లుదేవాదాయ శాఖ





కమిషనర్ కు మంత్రి తుమ్మల,దిశానిర్దేశందక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. మార్చి రెండు వేల ఇరవై ఆరు లో శ్రీరామనవమి సీతారాముల కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షించారు. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు ముఖ్యమంత్రి ఆదేశాలతో ముప్పై నాలుగు కోట్ల రూపాయలు విడుదల చేయడం తో భూ సేకరణ పూర్తి చేయడం జరిగింది. ఆలయం విస్తరణ పనులు కోసం భూ సేకరణ పూర్తవడంతో ఆలయం మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార నిర్మాణాలు చేపట్టాలని,ఆగమ శాస్త్రం ప్రకారం ఆర్కిటెక్ట్ ఇచ్చిన డిజైన్లు (మాస్టర్ ప్లాన్) ముఖ్య మంత్రి గారి ఆమోదం తో ఫైనల్ చేసి పనులు మొదలు పెట్టాలని మంత్రి తుమ్మల, సూచించారు. దీంతో దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి. రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. బుధవారం నాడు హైదరాబాద్ సచివాలయం లో దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, తో ఆలయ విస్తరణ పనులు పై మంత్రి తుమ్మల, చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల, మాట్లాడుతూ దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం పదహారు వందల అరవై నాలుగులో భక్త రామదాసు నిర్మాణం చేశారు. పెరుగుతున్న భక్తుల సౌకర్యం కోసం ఆలయం విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు దశల వారీగా మూడు ఏళ్ళలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల, దిశా నిర్దేశం చేశారు.మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు. నమూనాలు సిద్ధం... శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించేలా మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. గోదావరి పుష్కరాలు కుంభ మేళా మాదిరి ఏర్పాట్లు: వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమిషనర్ తో చర్చించారు. పుష్కర ఏర్పాట్లపై అన్నీ శాఖలతో సన్నాహక సమావేశం నిర్వహించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కుంభమేళా తరహాలో భద్రాచలం లో పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం దర్శనానికి మరియు గోదావరి నదిలో పుష్కర స్నానానికి లక్షలాది మంది భక్తులు వస్తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్నానాల ఘాట్లు ఏర్పాటు చేయాలని వసతి కేంద్రాలు, మెడికల్ క్యాంప్ లు శానిటేషన్, తాగునీరు, రవాణా సౌకర్యాలు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.రెండు వేల మూడు లో రెండు వేల పదిహేను లో గోదావరి పుష్కరాలు సమయంలో మంత్రిగా ఉన్న తుమ్మల అప్పటి అనుభవాలను గుర్తు చేసారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ప్రణాళికలు పై ఎండోమెంట్ కమిషనర్ కు మంత్రి తుమ్మల, తన అనుభవాలు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణ ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా ఉండాలని కోట్లాది మంది భక్తులు మెచ్చేలా పుష్కరాల ఏర్పాట్లు చేయాలని ఎండోమెంట్ కమిషనర్ హరీష్,కు మంత్రి తుమ్మల, ప్రభుత్వ విధానం వివరించారు.

# జగ్గారెడ్డి స్వగృహం లో కన్నుల పండువగా గా సత్యనారాయణ స్వామి కథ, అయ్యప్ప మహా పడి పూజ

**పూజలో పాల్గొన్న దంపతులు జయా-గుణ., దత్తు, జగ్గారెడ్డి, నిర్మల**

**ప్రతీ ఏటా డిసెంబర్ 31 న జగ్గారెడ్డి స్వగృహం లో ఆనవాయితీగా సత్యనారాయణ స్వామి కథ,**

**అయ్యప్ప మహా పడి పూజ**

**పెద్ద ఎత్తున పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు, నాయకులు, కార్యకర్తలు**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం.....**



సంగారెడ్డి పట్టణం లోని రామ్ నగర్ రామ్ మందిర్ వద్ద జగ్గారెడ్డి స్వగృహం లో సత్యనారాయణ కథ, అయ్యప్ప మహా పడి పూజ ఘనంగా జరిగాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రతీ ఏటా డిసెంబర్ 31 న ఆనవాయితీగా ఈ పూజలను జగ్గారెడ్డి నిర్వహిస్తుంటారు. ప్రతీఏడు మాదిరిగానే ఈ సారి సైతం ఈ పూజలు కన్నుల పండుగ గా జరిగాయి. ఉదయం 10 గంటలకు సత్యనారాయణ స్వామి కథ తో ప్రారంభమయ్యే ఈ పూజ కార్యక్రమాల్లో మధ్యాహ్నము అయ్యప్ప పూజ, సాయంత్రం మొదలుకుని అర్ధరాత్రి వరకు మహా పడి పూజా కార్యక్రమాలు ఉంటాయి. ఈసారి ప్రత్యేకంగా మధ్యాహ్నము యోగిని పుష్పార్చన, రుద్రాభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ భజన బృందాల చే ఏర్పాటు చేసిన భజనలు భక్తులను అలరించాయి. ఈ పూజా కార్యక్రమాల్లో జగ్గారెడ్డి కుమార్తె , అల్లుడు జయా- గుణ లతో పాటు కొడుకు దత్తు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు కృషి

### నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ చంద్రశేఖర్

### కలెక్టర్ కు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ





జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తాను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి. చంద్రశేఖర్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జిల్లా





ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ

విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిసిసి బ్యాంక్ సీఈవో శంకర్ నాయక్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, నల్గొండ తహసీల్దార్ పరుశురాం, ఈ జిల్లా మేనేజర్ దుర్గా రావు, కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు, జిల్లా కలెక్టర్ సీసీలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి, పలువురు మీడియా ప్రతినిధులు, తదితరులు పూల మొక్కలు, పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

## ధూళికట్ట గ్రామపంచాయతీలో గ్రామసభ ధూళికట్ట

### సర్పంచ్ మారం కొమురయ్య యాదవ్



ఎలిగేడు, డిసెంబర్ 31 అక్షర కలం

ధూళికట్ట గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మారం కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ. గ్రామ సభ అనేది ప్రజల హక్కు అని గ్రామ అభివృద్ధికి ఇది కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామసభలో సిసి రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీలు సమస్యల వంటి పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో చేపట్టవలసిన ప్రణాళికలపై పనులు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారం కొమురయ్య యాదవ్, ఉప సర్పంచ్ మేచినేని అండాలు, గ్రామపంచాయతీ కార్యదర్శి పున్నమయ్య. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సంధ్య . అంగన్వాడి టీచర్లు . ఆశాలు,ఏఎన్ఎం. సిఏలు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ,వార్డు సభ్యులు, ఇరుగురాల సుగుణ,మెండ ఐలయ్య,కొండ ఓదెలు, కొమురయ్య, బొందయ్య రవి ,శ్రీను, శృతి, అనూష, లక్ష్మి, రవిణ. గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్మాస్టర్ గోపాల్ రెడ్డికి పదవి విరమణ శుభాకాంక్షలు

### ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



మోత్కూర్ అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి విద్యార్థులను సక్రమమైన మార్గంలో నడిపించిన తీపిరెడ్డి గోపాల్ రెడ్డి నేడు మోత్కూరులో పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా మోత్కూరులో ఏర్పాటు చేసిన సన్మాన సభలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి కి ఘనంగా సన్మానించి చిరు సత్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహ చారి,మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, ఎద్దు వెంకన్న, చెరుకు శ్రీను, పోతగాని మల్లేశం, ఎలగందుల శ్రీను, ఆరె వెంకన్న, గడ్డం హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం ఐమాక్స్ లైట్ల ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ నగేష్



ఆత్మకూర్ ( ఎం) అక్షర కలంఆత్మకూరు (ఎం)

పట్టణ కేంద్రంలో రాంనగర్ హనుమాన్ యూత్ దగ్గర ఇచ్చిన మాట ప్రకారం ఐమాస్ట్ లైట్ లను ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు తను ఇచ్చిన మాట ప్రకారం హనుమాన్ యూత్ కి రూ. 1,10,000 విలువ గల ఐమాస్ట్ లైట్ లను ఏర్పాటు చేశానని,ఓడిన గెలిచిన ప్రజా క్షేత్రంలో ఉంటానని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్య నా సమస్యగా భావిస్తూ ఆత్మకూర్ అభివృద్ధి ద్వేయంగా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,9 వ వార్డు సభ్యులు తవిటి శైలజ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, పైళ్ల దామోదర్ రెడ్డి, చెరుకు శ్రీను, లోడి మధు, ఎలాగందుల శ్రీను, తొండల అనిల్, కోరే మహేష్, రంగా, శ్రీకాంత్, హనుమాన్ యూత్ కమిటి సభ్యులందరూ పాల్గొన్నారు.

### కిషోర్ శివరాం నాయక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం...

అక్షర కలం/బూర్గంపాడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పంచాయతీ పరిధిలో బ్రిడ్జి దగ్గర నుంచి మసీద్ రోడ్డు వరకు మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించిన నూతన సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్, ఉప సర్పంచ్ కన్నె దారి రమేష్. ఐ టి సి అధికారి చెంగల్ రావు, ఈవో మహేష్. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాళ్లూరి జగదీశ్వర్ రావు, కాకర్ల సత్యనారాయణ, మోహన్ రెడ్డి, బాలి శ్రీహరి, నాగిరెడ్డి, పదకొండోవ వార్డు మెంబర్ తిరుపతి ఏసోబు,సారపాక బ్రిడ్జి దగ్గర సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు కిషోర్ శివరాం నాయక్, ఉప సర్పంచ్ కన్నదారి రమేష్, ఐటీసీ మేనేజర్ చెంగల్ రావు, మోహన్ రెడ్డి రత్నారెడ్డి కాకర్ల సత్యనారాయణ తాళ్లూరు జగదీష్ రావు బాలి శ్రీహరి నాగిరెడ్డి పాల్గొన్నారు



## ఆప్త మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



అక్షరకలం నల్గొండ

అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి పూర్వ విద్యార్థి మిత్రులు. నల్గొండ పట్టణం లోని బొట్టుగూడా హైస్కూల్లో తమ తో పాటు కలిసి చదువుకున్న 2002 – 2003 బ్యాచ్ కి సంబంధించిన కందిమల్ల రవీందర్ రెడ్డి ఇటీవలే అకాల మరణం పొందారు. విషయం తెలుసుకున్న పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. సమాచార హక్కు వికాస సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు బైరు సైదులు గౌడ్, బజరంగ్ దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జుకురి సంపత్ వర్మ ఆధ్వర్యంలో రూ.50000 సేకరించిన నగదును రవీందర్ రెడ్డి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. మిత్రుడు రవీందర్ రెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన సీనయ్య, రాపోలు రవికుమార్, అంబేద్కర్, కత్తుల నాగరాజు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జుజ్జులరావుపేట మాజీ సర్పంచ్ .... మాజీ ఎంపీటీసీ కారు దిగి కాంగ్రెస్ బాట!

### ఎన్నికలు ముగిసినా ఆగని చేరికల జోరు..

### హస్తం గూటికి 45 కుటుంబాలు

### మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిక

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

కూసుమంచి : పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినా బిఆర్ఎస్కు వరుస షాక్లు తగులుతూనే ఉన్నాయి. తాజాగా కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ ముఖ్య నేతలే గట్టి ఎదురుదెబ్బ ఇచ్చారు. మాజీ సర్పంచ్ పడిశాల గోపి, మాజీ ఎంపీటీసీ బారి నాగేశ్వరరావు తమ అనుచర వర్గంతో కలిసి గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ బాట పట్టారు. ప్రధాన నేతల మూకుమ్మడి వలసకంచర్ల జీవన్ రెడ్డి నాయకత్వంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి శ్రీరాముల రాము, మల్లెబోయిన వీరభద్రం, పడిశాల మహేష్ సహా దాదాపు 45 కుటుంబాలు బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. గ్రామంలో ఆ పార్టీకి వెన్నెముకగా ఉన్న నేతలే ఒక్కసారిగా పార్టీ వీడటంతో జుజ్జులరావుపేటలో బిఆర్ఎస్ ఖాళీ అయినట్లయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాక్షేమ పథకాలు, నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే తమను కాంగ్రెస్ వైపు నడిపించాయని ఈ సందర్భంగా పడిశాల గోపి, నాగేశ్వరరావు పేర్కొన్నారు. "ప్రజల పక్షాన నిలిచే నాయకత్వమే మాకు ముఖ్యం.. అందుకే కాంగ్రెస్లో చేరాం" అని వారు స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో పట్టున్న నాయకులు హస్తం గూటికి చేరడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొని కొత్తగా చేరిన వారికి ఆహ్వానం పలికారు.



## రహదారి భద్రతలో అందరూ భాగస్వాములు కావాలి.....

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా జాతీయ రహదారి భద్రతా మాసాన్ని జనవరి 1 నుంచి 31 వరకు జిల్లాలో విస్తృతంగానిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. రహదారి భద్రతా మాసంలో భాగంగా జిల్లావ్యాప్తంగా అవగాహన,ఎన్ఫోర్స్మెంట్ శిక్షణ, తనిఖీలు, సమీక్ష సమావేశాలు వంటి కార్యక్రమాలతో కూడిన 31 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి 1న రహదారి భద్రతా మాసాన్ని అధికారికంగా ప్రారంభించి, రహదారి భద్రతపై ప్రతిజ్ఞ, పోస్టర్లు?బ్యానర్ల ఆవిష్కరణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తదుపరి రోజుల్లో సీట్బెల్ట్ వినియోగం, హెల్మెట్ తప్పనిసరి , మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగం, వాహనం నడుపుతూ మొబైల్ వినియోగం వంటి అంశాలపై కళాశాల విద్యార్థులతో ర్యాలీ లు నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. హెవీ వెహికిల్స్, ఆటో డ్రైవర్లకు ఆరోగ్య, కంటి పరీక్షల నిర్వహణకు క్యాంపులను ఏర్పాటు చేయనున్నట్లు, పాఠశాలల మేనేజ్మెంట్ కు పాఠశాలల బస్సుల సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్లను పోలీస్, ఆర్ అండ్ బీ శాఖలతో కలిసి గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. యువత భాగస్వామ్యంతో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ వాలంటీర్ల ద్వారా ర్యాలీలు, వీధి నాటకాలు నిర్వహించనున్నారు. ఆటో, టాక్సీ, ఆర్టీసీ మరియు భారీవాహన డ్రైవర్లకు సురక్షిత డ్రైవింగ్, ప్రయాణికుల ప్రవర్తన, ప్రథమ చికిత్సపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన, రంగోలి పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించనున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో "సేఫ్ విలేజ్ క్యాంపెయిన్" ద్వారా ఒక గ్రామాన్ని "మోడల్ రోడ్ సేఫ్టీ విలేజ్"గా ఎంపిక చేసి గ్రామస్తులకు రహదారి వినియోగంపై భద్రత అవగాహన




కల్పించనున్నట్లు తెలిపారు. సినిమా హాళ్లు, బహిరంగ ప్రదేశాలు, ట్రాఫిక్ కూడళ్ల వద్ద రహదారి భద్రతపై చిన్న చిత్రాలు,ఆడియో?వీడియో సందేశాలు ప్రదర్శించనున్నారు. వాహనాల ఫిట్నెస్, కాలుష్య నియంత్రణ (పీయూసీ) తనిఖీలు, వాహనాల నిర్వాహనపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రహదారి భద్రతా థీమ్తో టాబ్లో ప్రదర్శన ఏర్పాటు చేసి, వాహనదారులకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రెడ్క్రాస్, వైద్యశాఖ సహకారంతో ప్రజలకు, డ్రైవర్లకు ప్రథమ చికిత్స, అత్యవసర స్పందనపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి29 న మీడియా మరియు స్టేక్హోల్డర్ల సమావేశం నిర్వహించి, చేపట్టిన కార్యక్రమాల వివరాలు, విజయగాథలు, గణాంకాలను వెల్లడించనున్నారు. జనవరి 31న వాలెడిక్టరీ ఫంక్షన్ నిర్వహించి ఉత్తమంగా పనిచేసిన అధికారులు, వాలంటీర్లు, పాఠశాలలు, డ్రైవర్లను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ రహదారి భద్రతా మాసం కార్యక్రమాలలో అందరూ భాగస్వాములైవిజయవంతం చేయాలని, ట్రాఫిక్ నిబంధనలుపాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి, ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తిచేసారు.

అక్షరకలం APTELRNI No. 2009/27246

# రైతు వేదికలో యూరియా కార్డుల పంపిణీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31 :**

రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని జిల్లాలో సరిపడినన్ని యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ హైమావతి రైతులకు సూచించారు. బుధవారం జిల్లాలోని మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని రైతు వేదికలో యూరియా కార్డుల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు యాసంగి సీజన్ లో ఎక్కడ కూడా యూరియా కొరత రాకుండా పగడ్బందిగా ప్రణాళిక ప్రకారం అన్ని సెంటర్ లలో యూరియా బస్తాలను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మీ ప్రాంతాల్లోని వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారని మీ యొక్క పాసు బుక్ తీసుకుని వచ్చి యూరియా కార్డులను తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఒక ఎకరాకు 2 బస్తాల చొప్పున యూరియా పంపిణీ చెయ్యాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. కౌలు రైతులు సైతం అధైర్య పడవద్దని మీరు చేస్తున వ్యవసాయ క్షేత్ర పట్టాదార్ పాస్ బుక్ లేదా జిరాక్స్ తీసుకువస్తే యూరియా అందిస్తామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న యూరియా కొరత కథనాలను నమ్మవద్దని ప్రతి రైతుకు యూరియా అందించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ ఏఓ, ఏఈఓ తదితరులు ఉన్నారు.

# మినీ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న గుర్తుతెలియని వాహనం

**20 మంది ప్రయాణికులు సురక్షితం**




**అక్షర కలం : చిట్యాల (డిసెంబర్ 31)**

చిట్యాల పట్టణ కేంద్రంలో తెల్లవారుజామున మినీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైంది. తెల్లవారుజామున హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళుతున్న మినీ ట్రావెల్ బస్సును గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాద సమయములో బస్సు లో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులు ఎటువంటి ప్రాణహాని జరగకుండా బయటపడ్డారు. ఈ సంఘటనపై చిట్యాల పోలీసులు .కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉప్పల్ నియోజగవర్గ వాసులకి దళిత రత్న అవార్డులు

**మాస శేఖర్ అధ్వర్యం లో ఎం ఎల్ ఎ చేతుల మీదుగ అవార్డుల అందజేత.**

**ఉప్పల్(అక్షర కలం)డిసెంబర్:31**

ఉప్పల్ నియోజకవర్గ దళితుల అభివృద్ధికై పటుపడిన నాయకులకి దళిత రత్న అవార్డు దక్కింది. దళితుల ఎదుగుదలకు సహకరించిన పెద్దలు,వారు చెస్తున్నా సేవను గుర్తించి ఇవ్వడం జరిగింది. షెడ్యూలు కులాల హక్కుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మాసశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా దళితరత్న అవార్డులను అందజేయడం జరిగింది. దళిత రత్న అవార్డు అందుకున్న వారిలో కోంద్ర రాములు,పొడిశెట్టి కృష్ణ,కొంగర రామచంద్రం,దేవి పురుషోత్తం,పడిగం రాంనర్సయ్య ,మొగిలిపాక రామచంద్రం,పారుపల్లి నరసింహ, కట్టా భాస్కర్ లు ఉన్నారు. తదనంతరం అవార్డు తీసుకున్న వారు మట్లాడుతు మమ్ములని వెనకుండి నడిపించిన మాస శేఖర్ కి దన్యవాదాలు తెలుపుతు,భవిష్యత్తులో మాస శేఖర్ ఎల్లావేలల తోడుంటమన్నారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ మాల సంఘం ఉపాధ్యక్షుడు అనుముల వీర,మాల సంక్షేమ



సంఘం ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్, మాదరి శ్రీనివాస్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకుడు కోంద్ర లింగస్వామి(జానీ),నక్క సుందర్,సాయి,రాంబాబు,దేవి మహేందర్,బన్నీ,తదితరులు పాల్గొన్నారు

# పురాతన ఆచారాలతో ఆధ్యాత్మికత పెంపొందుతుంది

**ఆల్ఫోర్స్ లో ఘనంగా హార్మోని వేడుకలు**

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 31 అక్షర కలం**



పురాతన పండుగలు భారతీయ సంస్కృతిలో ప్రధానమైన స్థానాన్ని కలిగి ఉన్నాయని, సాంప్రదాయాలు, ఆచారాలతో ప్రజల్లో ఆధ్యాత్మికత పెంపొందుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో పురాతన పండుగ యొక్క విశిష్టతను తెలుపుతూ కేజీ విద్యార్థులు హార్మోని పేరిట నిర్వహించిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైతం పురాతన పండుగల యొక్క విశిష్టతను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని ఆలోచనతో విద్యార్థులచే ప్రత్యక్షంగా పండుగలు నిర్వహిస్తూ విద్యాబోధన చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యా బోధన చేస్తూ విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడంతో పలు రంగాల్లో విద్యార్థులు రాటుదేలుతున్నారని అన్నారు. చదువుతోపాటు సాంస్కృతిక, క్రీడారంగంలో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. పండుగలు యొక్క విశిష్టతను తెలుపుతూ విద్యార్థులు ప్రదర్శించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులచే చక్కటి ప్రదర్శన ఇచ్చేలా ప్రోత్సహించిన అధ్యాపకులను అధినేత నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాప బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం





**నిర్మల్: అక్షరకలం**

మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా జనవరి 1వ తేదీన సంబంధిత నోటీసు బోర్డులపై ప్రచురించడం జరుగుతుందని వివరించారు. జాబితాలో పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే, నిబంధనల ప్రకారం సకాలంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. వారి ద్వారా వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్ల వారీ తుది ఓటర్ల జాబితాను 2026 జనవరి 10వ తేదీన ప్రచురించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, సమగ్ర ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అప్పల గణేష్, శ్రావణ్ రెడ్డి, అజంబిన్ యహీయా, రాము, సయ్యద్ హైదర్, నాందేడపు చిన్ను, భరత్వి, జయ్, మజార్, వినోద్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

# నర్వ పోలీస్ స్టేషన్ కు 04 బరికేట్స్ విరాళం: -ఎస్సై పబ్బతి రమేష్.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,31.)**

నారాయణపేట జిల్లాలోని నర్వ మండల పరిధిలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రతిభ హై స్కూల్ కరెస్పాండెంట్ మరియు నర్వ గ్రామ సర్పంచ్ అయిన హన్మంత్ రెడ్డి నర్వ పోలీస్ స్టేషన్‌కు నాలుగు (04)బరికేట్స్ ను విరాళంగా అందించారు. ఈ బరికేట్స్ వాహనాల తనిఖీలు నిర్వహించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎంతో ఉపయోగపడతాయని నర్వ ఎస్సై పబ్బతి రమేష్ తెలిపారు. ప్రజల భద్రతకు తోడ్పడే విధంగా ప్రజాప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలోబీ ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా సహకరించాలని ఎస్ఐ కోరారు. ప్రజల సహకారంతోనే సురక్షితమైన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్వ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.




# చౌడమ్మ గుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం

**అన్నదాన ప్రభువులు మధురాపూర్ సర్పంచ్ లక్నాపురం బిందు శివశంకర్ రెడ్డి దంపతులు, మల్కయ్య గారి స్వప్న గోవర్ధన్ రెడ్డి దంపతులు అన్నదానం మహాదానం : గురుస్వామి గిరీష్ నాయర్**





**అక్షర కలం షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ :గురు స్వామి బ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ సతీష్ నాయర్ గురుస్వామి గారి దివ్య ఆశీస్సులతో, శ్రీశ్రీశ్రీ గిరీష్ నాయర్ గురు స్వామి గారి ఆధ్వర్యంలో బుధవారం రోజు మధ్యాహ్నం చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామీ నామ స్మరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుస్వామి గిరీష్ నాయర్ మాట్లాడుతూ చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో 41 రోజులపాటు నిత్యా అన్నదాన కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయని అన్నారు. అన్ని దానాలలోకెల్ల అన్నదానం అతి శ్రేష్టమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధురాపూర్ సర్పంచ్ లక్నపురం శివశంకర్ రెడ్డి, మల్కయ్య గారి గోవర్ధన్ రెడ్డి, లక్నపురం హరీశ్వర్ రెడ్డి, లక్నపురం రాజశేఖర్ రెడ్డి, పంది శివారెడ్డి, మల్కయ్య గారి మహేశ్వర్ రెడ్డి, నక్కల శ్రీనివాస్ గౌడ్, చంద రవికుమార్, బిక్షపతి గౌడ్, శేరిగూడ గ్రామస్తులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,సాయి కుమార్ రెడ్డి, పూర్ణచందర్, వినోద్ నరేష్ అక్కని జంగయ్య పసుల సాయి అయ్యప్ప భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ బుకింగ్ యూరియా యాప్ పై అవగాహన కల్పించాలి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ నరసింహారావు**

**అక్షరకలం నల్గొండ**

రైతులకు "ఫెర్టిలైజర్ బుకింగ్ యూరియా" యాప్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ నరసింహారావు డీలర్లకు సూచించారు. బుధవారం ఆయన చిట్యాలలో గ్రోమోర్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా యాప్ పై రైతులకు ఎంతవరకు అవగాహన ఉందో తెలుసుకోవడంలో భాగంగా రైతులతో నేరుగా యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసే విధానం, సేఫ్ టు బై సేఫ్టీ ప్రాసెస్ ను అడిగి తెలుసుకున్నారు. యాప్ ద్వారా రైతులకు పారదర్శకత, అకౌంటు ఆధారిత యూరియా సరఫరా జరుగుతున్నదని రైతులకు వివరించారు. గ్రోమోర్ సెంటర్ అందిస్తున్న సేవలను తెలుసుకొని అభినందించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ రత్నం, సునీల్, గ్రోమోర్ సెంటర్ మేనేజర్ శేషన్న, అధికారులు ఉన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955